
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 26, ఆగష్టు 2024 16 పేజీలు



# నేడు కృష్ణాష్టమి



సూర్యాపేట ప్రభాతవార్త:

సృష్టికర్త అయిన మహావిష్ణువు బ్రహండాన్ని ఉద్ధరించడానికి శ్రీకృష్ణుడిగా జన్మించిన కృష్ణ జన్మాష్టమిని" కృష్ణాష్టమి"గోకులాష్టమి"అని పిలుస్తారు. ఉట్లపండుగ అని కూడా పిలువబడే శ్రీకృష్ణా జన్మాష్టామి గురించి తొలి తెలుగు వాగ్గేయ కారుడు తాళ్ళపాక అన్నమాచార్యుడు ఒక కీర్తనలో సెలవిచ్చారు. ద్వాపర యుగంలో శ్రీముఖ నామ సంవత్సరంలో శ్రావణ మాసంలో బహాళ అష్టమి నాడు అర్ధ రాత్రి రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణ జననం జరిగిందని పురాణాలు చెబుతున్నాయి.శ్రీకృష్ణుడు పరిపూర్ణుడు.అన్ని అవతారాలలో కృష్ణావతారమే పూర్ణావతారామని ప్రసిద్ధి.అందుకే ఆయన్ని కృష్ణ పరమాత్మ అంటారు.కృష్ణ పరామాత్మ ఆవిర్భవించిన దివ్య తిధి కృష్ణాష్టమి .ఈ పండుగ

2లో...

## 'ఆర్ఓఆర్ చట్టం' తో

- సాదాబైనామాల అమలకు గ్రీన్ సిగ్నల్
- పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులే చట్టం పరిధిలోకి..
- ఏళ్ల తరబడి నిరీక్షణకు పడనున్న తెర
- ప్రభుత్వ నిర్ణయంపై రైతుల హర్షాతిరేకాలు

# అన్నదాతల్లో ఆశలు

8లో...



ప్రభాతవార్త, సూర్యాపేట:

రాష్ట్రష ప్రభుత్వం నూతన రెవెన్యూ హక్కుల చట్టాన్ని తీసుకురావడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కొత్త రెవెన్యూ హక్కుల చట్టం-2024లో సాదా బై నామాలను అమలు చేస్తామని చట్టంలో పొందుపరచడంతో రైతుల ఆనందానికి అవధులు లేవు. ఏళ్ల తరబడి సాదా బైనామాల సమస్య పరిష్కారానికి నోచుకోక పోవడంతో నిరీక్షించారు. గతంలో తెల్ల కాగితాలపై రాసుకున్న అగ్రిమెంట్లకు ఎంతో విలువ ఉండేది. ఆ తర్వాత రెవెన్యూ శాఖలో సంస్కరణల ఫలితంగా అగ్రిమెంట్ కాగితాలకు విలువ పెరిగింది. రూ.50,100 విలువచేసే అగ్రిమెంట్ స్టాంపులపై రాసుకుంటే చెల్లుబాటు అయ్యేది. అవసరమైతే రాసుకున్న అగ్రిమెంట్ స్టాంపులను కోర్టుకు సమర్పించి న్యాయం సైతం పొందిన రైతులు ఎందరో ఉన్నారు.

ఆ తర్వాత రిజిష్ట్రేసేషన్‌ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈక్రమంలో కాగితాలపై భూమి యాజమాన్య హక్కులు పొందాలు నుకున్న రైతులు నష్టపోయారు. సాదా బైనామాలకు సైతం హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో గత ప్రభుత్వం 2020 సంవత్సరంలో కొత్త రెవెన్యూ చట్టాన్ని ప్రవేశపెట్టింది. ధరణిని ప్రవేశపెట్టింది. ధరణి ద్వారా భూములకు సంబంధించి కార్యక్రమాలను నిర్వహించింది. ధరణిలో పలు ఆప్షన్లు లేకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్న సంగతి తెలిసిందే. పట్టా భూములు కూడా ప్రభుత్వ భూములుగా ధరణిలో నమోదు కావ డంతో ఏళ్ల తరబడి రైతులు తహసిల్దార్, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగిన సంగతి తెలిసిందే. తమ పట్టా భూమిని తమ పేరు మీదికి రిజిష్ట్రేషన్ అయ్యేలా చూడాలని ఫిర్యాదులు సైతం చేశారు. అయినప్పటికీ కొందరి రైతులు పట్టా భూములు వారి పేరు మీదికి మారకపోవడంతో నేటికీ మార్చే పనిలో తిరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ధరణిలో సాదా బైనామాలకు సంబంధించి రిజిష్ట్రేషన్ ఆప్షన్ లేకపోవడంతో దరఖాస్తుదారులు ఎన్నో పర్యాయాలు రెవెన్యూ అధికారులకు విన్నవించారు. ఆందోళనలు సైతం చేపట్టారు. ప్రజావాణిలో కలెక్టర్లకు విన్నవించారు. అయినప్పటికీ సాదా బైనామాలకు మోక్షం రాకపోవడంతో నేటికీ సమస్య పరిష్కారానికై నిరీక్షిస్తున్న సంగతి తెలిసిందే. గత ప్రభుత్వము సాదా బైనామాల సమస్యలు పరిష్కరిస్తామని దరఖాస్తులు స్వీకరించింది. దరఖాస్తుల స్వీకరణకే పరిమితమైంది తప్ప సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 25,430 సాదా బైనమాల దరఖాస్తులు రైతులు చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దరఖాస్తు దారులు మూడు నాలుగు సంవత్సరాలుగా సమస్య పరిష్కారానికై అధికారుల చుట్టూ తిరుగుతున్న నేపథ్యంలో స్పందించిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ఆర్ఓఆర్ చట్టం-2024ను తీసుకొచ్చింది. దీంతో దరఖాస్తుదారుల ఆశలు చిగురించాయి. కొత్త చట్టంలో సాదా బైనామాల అంశాన్ని పొందుపరచడంతో ఏళ్ల తరబడి నలుగుతున్న సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ముందుగా ఎలాంటి సమస్యలు లేని సాదా బైనామాలన్నిటిని పరిషన్కరిస్తామని ప్రభుత్వము స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. సమస్యలు నెలకొంటే విచారణ జరిపి అనంతరము పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని

## నిండు వర్షాకాలంలో ప్రవహించని నీటి వనరులు



- నిండు వర్షాకాలంలో ప్రవహించని నీటి వనరులు
- నీళ్లు లేక వెలవెల పోతన్న చిన్న నీటి వనరులు
- కరవు రక్కసిలో కొట్టుమిట్లాడుతున్న అన్నదాతలు
- అసంపూర్తిగా ఆగిపోయిన దేవాదుల, పిల్లాయిపల్లి, ధర్మారం కాలువలు
- ప్రతిపాదనలకే పరిమితమైన నివేదికలు
- బిల్లు రావడం లేదని చేతులెత్తిస్తున్న కాంట్రాక్టర్లు

16 లో..



## ప్రభుత్వ ఆసుపత్రిలో విధుల పట్ల నిర్లక్ష్యం ఆరుగురు సిబ్బంది సస్పెండ్



జిల్లా అధనపు కలెక్టర్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ఆసుపత్రి ఇంచార్జి సూపరిండెంట్ మంగ్తా నాయక్

8 లో..

## నల్గొండ జిల్లా ఆసుపత్రిలో మరో దారుణం...



నల్లగొండ 25 ప్రభాతవార్త

కుర్చీలో కూర్చొని మహిళ ప్రసవించిన దారుణ ఘటన జరిగిన రెండు రోజులకే నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మరో దారుణం వెలుగుచూసింది. డెలివరీ కోసం వచ్చిన గర్భిణీపై వైద్యురాలు దాష్టీకానికి పాల్పడ్డారు. మాడ్గులపల్లి మండలం గ్యారకుంట పాలెంకు చెందిన గర్భిణీ చెరుకుపల్లి శ్రీలత డెలివరీ కోసం రాగా వైద్యురాలు బలవంతంగా ఆపరేషన్ చేయడంతో శిశువు మృతి చెందింది. ఇటీవల ఘటన నేపథ్యంలో

- వైద్యుల నిర్లక్ష్యం... శిశువు మృతి
- వైద్యురాలిలో రాని మార్పు

2వ పేజీ లో..

# తల్లిని చంపిన కొడుకు




మొదటి పేజీ తరువాయి

## - అదే కత్తితో గొంతుకోసుకొని తాను అత్మహత్య

**నిడమనూరు, అగస్టు 25, ప్రభాతవార్త:**
తల్లిని కొడుకు కత్తితో గొంతుకోసి చంపి తాను కూడా అదే కత్తితో గొంతుకోసుకొని అత్మహత్య చేసుకున్న సంఘటన నిడమనూరు మండల కేంద్రంలో అదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రావివరాల చిన్న వీరయ్య సాయమ్మ (65)లకు ముగ్గురు సంతానం. వీరిలో కూతురు పద్మ, పెద్ద కుమారుడు శ్రీనివాస్, చిన్న




కుమారుడు శివకుమార్‌లు ఉన్నారు. చిన్నవీరయ్య చిన్న కుమారుడు శివకుమార్ (35)కు గత 12 సంవత్సరాల క్రితం అక్క కూతురుతో వివాహం జరిగింది. దీంతో శివకుమార్ మద్యం సేవించి భార్యతో ఘర్షణ పడుతుండేవాడు. ఈ క్రమంలో భార్యభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడి శివకుమార్ భార్య మేఘన రెండు సంవత్సరాల క్రితం పుట్టింటికి వెళ్లింది. దీంతో మానసిక వేదనకులోనై తరచూ మద్యం సేవించి వచ్చి మద్యానికి డబ్బులు ఇవ్వమని తల్లి సాయమ్మతో గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలో అతని భార్య పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకొని విడాకులు తీసుకోవడానికి ఒప్పందం చేసుకున్నారు. దీంతో భార్య మేఘన ఈ నెల 24న రెండో పెళ్లి చేసుకుంది. ఈ పెళ్లికి తన తండ్రి చిన్న వీరయ్య వెళ్లగా, తల్లి సాయమ్మ ఇంట్లోనే ఉన్నది. అమె పెళ్లికి నాన్న ఎందుకు వెళ్లాడని సాయమ్మతో ఘర్షణ పడ్డాడు. శనివారం అర్థరాత్రి శివకుమార్ మద్యం సేవించి వచ్చి నిద్రిస్తున్న తల్లిని కూరగాయలు కోసే కత్తితో గొంతుకోసి చంపాడు. తల్లి చనిపోయిన తరువాత భయంతో తాను కూడా అదే కత్తితో గొంతుకోసుకొని అత్మహత్య చేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న



మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐ జనార్థన్‌గౌడ్, ఎస్ఐ గోపాల్‌రావు, ఏఎస్ఐ జోజి, పోలీసులు సంఘటన స్థలానికి క్లూస్ టీమ్, డాగ్‌స్క్వాడ్ బృందంతో పరిశీలించారు. తండ్రి చిన్న వీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నల్గొండ జిల్లా ఆసుపత్రిలో మరో దారుణం

మొదటి పేజీ తరువాయి

ఉన్నతాధికారుల మందలింపుతో నిన్నటి (శనివారం) నుంచి వైద్య సిబ్బంది సరిగా పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. దీంతో డెలివరీ కోసం శ్రీలత ప్రైవేట్ ఆసుపత్రిలో చేరేందుకు బయటికి వెళ్తుండగా మందలించిన వైద్యురాలు బలవంతంగా ఆపరేషన్ చేస్తానని నమ్మబలికినట్లు తెలుస్తోంది. వైద్యురాలు కోపంతో ఆపరేషన్ చేశారని భయపడినట్టే ఆపరేషన్ చేసి శిశువును చంపారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ దారుణ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంటుంది. రెండు రోజుల క్రితమే దారుణం : కాగా రెండు రోజుల క్రితమే నల్లగొండ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో దారుణం వెలుగుచూసింది. ఆసుపత్రి డాక్టర్, నర్సులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నిండు గర్భిణీ తాను కూర్చున్న కుర్చీలోనే ప్రసవించింది. నల్గొండ జిల్లా నేరడుగొమ్ము మండలానికి చెందిన గర్భిణీ నల్లవెల్లి అశ్వినికి నొప్పులు రావడంతో గురువారం రాత్రి 10 గంటల సమయంలో దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి వెళ్లింది. అక్కడ డాక్టర్లు లేకపోవడంతో నర్సులు ఆమెను అంబులెన్స్ ఏర్పాటు చేసి నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రాత్రి 12.30 గంటలకు ఆమె అక్కడకి చేరుకోగా డాక్టర్ నిఖితతో పాటు నర్సులు అశ్వినిని పరిశీలించి ప్రసవానికి ఇంకా సమయం ఉందని చెప్పారు. అరగంట తర్వాత రెండోసారి బిపిని పరీక్షించి ప్రసవానికి ఇంకా సమయం ఉందని అటుఇటు నడవాలని సూచించారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో అశ్విని నడుస్తుండగా నొప్పులు అధికమై అక్కడే ఉన్న కుర్చీలో కూర్చోగా ఆ మరుక్షణమే ప్రసవించింది. అశ్విని తల్లి బిడ్డను గట్టిగా పట్టుకోని డాక్టర్లను పిలవగా నర్సులు వచ్చి వైద్య సేవలు అందించారు. అయితే బిడ్డకు మాత్రం ఏలాంటి ప్రమాదం జరగలేదు. డాక్టర్‌తో పాటు నర్సుల నిర్లక్ష్యం వల్లే ఆమె కుర్చీలోనే ప్రసవించినట్టు అధికారులు గుర్తించారు. ఇందుకు బాధ్యులైన డ్యూటీ డాక్టర్ నిఖితతో పాటు స్టాఫ్ నర్సులు ప్రమీల, ఉమ, పద్మ, సుజాతలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా దేవరకొండ ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ శాంతిస్వరూప లేకపోవడం నర్సుల నిర్లక్ష్యాన్ని ఉన్నతాధికారులు గుర్తించారు. దీంతో డాక్టర్ శాంతి స్వరూపతో పాటు నర్సులు విజయలక్ష్మి, సైదమ్మ, మౌనిక, సరితలను సస్పెండ్ చేయాలని డిసిహెచ్‌ఎస్‌కు అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం సందర్శించిన అదనపు కలెక్టర్ దేవరకొండ, నల్గొండ ప్రభుత్వాసుపత్రిలో జరిగిన ఘటనలపై కలెక్టర్‌కు ప్రాథమిక నివేదికలు సమర్పించారు.

# నేడు కృష్ణాష్టమి

మొదటి పేజీ తరువాయి

అని కూడా పిలువబడే శ్రీకృష్ణా జన్మాష్టమి గురించి తొలి తెలుగు వాగ్గేయ కారుడు తాళ్ళపాక అన్నమాచార్యుడు ఒక కీర్తనలో సెలవిచ్చారు. ద్వాపర యుగంలో శ్రీముఖ నామ సంవత్సరంలో శ్రావణ మాసంలో బహళ అష్టమి నాడు అర్ద రాత్రి రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణ జననం జరిగిందని పురాణాలు చెబుతున్నాయి. శ్రీకృష్ణుడు పరిపూర్ణుడు. అన్ని అవతారాలలో కృష్ణావతారమే పూర్ణావతారామని ప్రసిద్ది. అందుకే ఆయన్ని కృష్ణ పరమాత్మ అంటారు. కృష్ణ పరామాత్మ ఆవిర్భవించిన దివ్య తిధి కృష్ణాష్టమి . ఈ పండుగ రోజున ఉదయాన్నే స్నానదాధులు పూర్తి చేసి షోడశోచారాలతో కృష్ణుని అర్చించాలి. పూజాది క్రతువు పూర్తయిన తరువాత శ్రీకృష్ణలీల ఘట్టాలని చదవాలని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. కృష్ణాష్టమి నాడు కేవలం భగవానుని పూజించడమే కాదు ఆయన లోని కొన్ని మంచి లక్షణాలని అలవర్చుకోవాలి. ప్రతి విషయంలోను స్వార్ధం , ఈర్ష్య, అసూయలను కొంతైన విడనాడి , మానవ జన్మకు సార్ధకతని ఏర్పరుచుకోవాలి. కృష్ణతత్వాన్ని పరిశీలిస్తే తన లీలల ద్వారా భక్తులకు జ్ఞానోపదేశం చేశాడు. ఆయన చేసిన అన్ని పనులలోను అర్ధం పరమార్ధం కనిపిస్తాయి. ధర్మపరిరక్షణలో రాగద్వేషాల కతీతంగా వ్యవహరించాడు. ఈ రోజున కృష్ణుని అర్చిస్తే సకల పాపాలు పోతాయి. ధర్మార్ధ , కామ, మోక్ష ప్రాప్తి కలుగుతాయని స్కాన్ధ పురాణం చెబుతుంది. అట్టి మహిమాన్వితమైన కృష్ణాష్టమి రోజు సూర్యోదయానికి ముందే లేచి తల స్నానం చేసి పసుపు రంగు బట్టలు ధరించాలి. తరువాత ఇంటిని పూజా మందిరంను శుభ్రం చేసుకోవాలి. గడపకు పసుపు, కుంకుమ, గుమ్మానికి తోరణాలు , పూజా మందిరంలో ముగ్గులు వేయాలి. పూజకు ఉపయోగించే పటములకు పసుపు, కుంకుమ, గంధం, పుష్పలతో అలంకరించుకోవాలి. పూజ గదిలో ఓ మందిరమును ఏర్పాటు చేసుకోని శ్రీకృష్ణుడు, రాధతో గల ఫోటోను గాని, ప్రతిమను గాని ఉంచాలి. ఇంతలో పూజకు పసుపు రంగు అంక్షితలు, కదంబ పుష్పలు , సన్నజాజులతో మాల, నైవేద్యానికి పానకం, వడ పప్పు, కమలాకాయలు వంటివి సిద్దం చేసుకోవాలి. కృష్ణాష్టమి రోజున ఒంటి పూట భోజనం చేసి , శ్రీకృష్ణుడికి పూజ చేసి శ్రీకృష్ణదేవాలయాలు, గౌడీయ మఠములను దర్శించుకోనే వారికి కోటి జన్మల పుణ్యఫలం సిద్దిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆలయాల్లో కృష్ణ అస్టోత్తర పూజ, కృష్ణ సహస్రనామ పూజ చేయించే వారికి వంశాభివృద్ధి , అష్టైశ్వరాలు చేకూరుతాయని పురోహితులు అంటున్నారు. ఖమ్మం పట్టణంలో పలు దేవాలయాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకులు జరిపేందుకు సిద్దమవుతున్నారు.



## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలునాయక్

**దేవరకొండ, ఆగస్టు 25, ప్రభాతవార్త:**



పట్టణంలో ముత్యాలమ్మ బజార్‌లో పెద్దమ్మ తల్లి అమ్మవారిని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, మాజీ ఎంపిటిసి నల్లగాసు జాను యాదవ్, నాయకులు నాయిని మాధవరెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, శ్రీశైలం యాదవ్, కిన్నెర హరికృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోనమెత్తిన గంగపుత్రులు

**ఖమ్మం, ఆగస్టు 25, ప్రభాతవార్త :**
ప్రతి ఏటా నిర్వహించే విధంగా శ్రావణమాసం మూడో ఆదివారం నాడు మున్నేటి నది ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ గంగాభవాని దేవాలయములో గంగా మాతకు గంగపుత్ర సంఘం జూబ్లీపుర, సారధినగర్ వారి ఆధ్వర్యంలో మహిళలు భారీ సంఖ్యలో మేళ తాళాలతో డబ్బు చప్పులతో పోతురాజులు విన్యాసాలతో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వీధి వీధినా తిరుగుకుంటూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని స్థానిక సంఘ అధ్యక్షులు వంగాల వెంకట్ తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురియాలని పాడిపంటలు సమృద్ధిగా పండించేలా చూడాలని మున్నేరు శాంతంగా ప్రవహించాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ప్రతి సంవత్సరం గంగమ్మ బోనాల పండగ నిర్వహిస్తున్నామనీ అందరినీ అమ్మవారు చల్లగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి, జిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ, స్థానిక సంఘ కార్యదర్శి కన్నం రమేష్, నాయకులు చేతి కృష్ణ, గోధుమల శ్రీనివాసరావు, సోమన బోయిన కుమారస్వామి, అంబటి రఘుబాబు, వడ్డెబోయిన బిక్షపతి, పిల్లి ఐలేష్, చేతి శ్రీనివాస్, పిల్లి బయన్న, బిజ్జ నరసింహస్వామి, నరుగుల ఆనంద్, మైస నవీన్, అంబటి నవీన్, నరుగుల బలరాం శంకర్, తవిడబోయిన రవి, పిల్లి వీరాస్వామి, అంబటి చిరంజీవి, పర్రె సతీష్, భైరి కొమ్మాలు, పూజారి రాజు, కన్నం సందీప్, పిల్లి సుబ్రహ్మణం మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాణి రుద్రమాదేవి వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షురాలిగి పోలోజు శ్రీలత

చౌటుప్పల్, ఆగస్టు 25 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని విద్యానగర్ చందన ప్లే స్కూల్ పక్కన రాణి రుద్రమాదేవి వినాయక ఉత్సవ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షురాలిగా పోలోజు శ్రీలత, కమిటీ సభ్యులుగా చొల్లేటి పద్మజ, గుత్తికొండ ఉషారాణి, ఎర్రగొల్ల అరుణ, వినుకొండ సరిత, బైరు ఝాన్సీ, సంగెం ప్రశాంతి, బొజ్జ రజని, దంతూరి రాజశ్రీ, ఎలవర్తి నవ్యశ్రీ, పుట్ట రమణ, బొమ్మ రమ్య, దాసోజు సంధ్య, కాలుముల ఈశ్వరీలు ఎన్నికయ్యారు.



## అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పించిన మాజీ జెడ్పీటిసి

బీబీనగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త



బీబీనగర్ ఇందిరమ్మ కాలనీలో బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ అమ్మవారి దేవాలయానికి పట్టు వస్త్రాలను మాజీ జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి సమర్పించారు. ప్రతి ఏటా నిర్వహించే విధంగా ఈ ఏడాది కూడా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, పొట్ట వెంకటేశం, పాలకూర గోపాల్, పొట్ట సత్యనారాయణ, మధు, పంజాల జంగయ్య, లక్ష్మణ్, నరసింహా, ఉప్పలయ్య, బాబు రాజు, కరుణాకర్, మహేష్ తదితరులున్నారు.

## ప్రియతమ నాయకునికి అభిమాని ఆహ్వానం

నార్కట్‌పల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త



తమ ప్రియతమ నాయకుడు తన కూతురు వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంకు నార్కట్‌పల్లి మండలం కొండపాకగూడెం గ్రామానికి చెందిన నాయకులు వల్కి శంకర్ ఆదివారం వివాహ ఆహ్వాన పత్రిక అందజేయగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ పత్రికను అందుకున్నారు.పై స్యాఇ నాయకుడినుండి కార్యకర్తలేకాకుండా ప్రజలను కూడా ఎంతో ఆదరంగా ఆహ్వానించే వేముల వీరేశం అంటే తకు ఎంతో గౌరవం అభిమానం అని అంతటి మంచి మనసున్న నాయకుని ఆశీస్సులు తమ పిల్లలకు అందాలనే వివామానాకి ఆహ్వానించానని శంకర్ అన్నారు.కార్యక్రమంలో బత్తుల ఉషయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, వేముల సత్తయ్య, వల్కి శివ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఊరంతా కలిసి అమ్మను కొలిచి

బీబీనగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంతో పాటు కొండమడుగు, రాఘవాపురం, చిన్నరావుపల్లి, మక్త అనంతారం గ్రామాల ప్రజలు ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. భకిత శ్రద్దలతో ప్రజలు బోనాలతో డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు బోనాలతో నైవేద్యాలను సమర్పించారు. గ్రామానికి చెందిన మహిళలు నెత్తిన బోనాలతో పద్బు వాయిద్యాలతో పోతరాజుల విన్యాసాలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని నైవేద్యాలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలను చల్లంగా చూడాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. అమ్మవార్లకు ఫలహార బండ్లను తీశారు.

## ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్



**డిండి,ఆగస్టు 25, ప్రభాతవార్త** ప్రభుత్వం రైతు రుణమాఫీని రేషన్ కార్డుతో సంబంధం లేకుండానే చేస్తామని భార్య భర్తలున్న రైతుల 2లక్షలకు పైబడిన రుణాలను మాఫీ చేయాలనీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భార్య, భర్తలు రైతులుగా ఉండి భార్యకి లక్ష పై చిలుకు ఋణం, భర్తకు 2లక్షలకు పై చిలుకు ఉన్న రుణాలను మాఫీ చేయలేదని, ఇద్దరిలో ఏ ఒక్కరికి రుణమాఫీ చేయకపోవడంతో భార్య భర్తలున్న రైతులకు తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం ఆలోచించి భార్య భర్తలున్న రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.ప్రతి రైతుకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలని కోరారు. డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతాంగం ఇప్పటికే వరి నాట్లు వేసుకున్నారని, ప్రాజెక్టులో నీరు మరో వారం రోజులకు మాత్రమే సరిపడే పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం, అధికారులు రైతుల పంటలను కాపాడేందుకు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా డిండి ప్రాజెక్టును నింపి రైతుల పంటలను కాపాడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్ అధికారులను కోరారు.

## హెడ్ కానిస్టేబుల్ కుమారిడికి సన్మానం

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 25:



హాలియా పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విదులు నిర్వహిస్తున్న యాదయ్య కుమారుడు మనోహర్‌కు అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా ఉద్యోగం రావడంతో అదివారం హాలియా పోలీస్ స్టేషన్‌లో మనోహర్‌ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి యాదయ్యను, మనోహర్‌ను శాలువాలతో సన్మానించి స్వీట్‌బాక్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## రైలు పట్టాల్లో లభించిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

బీబీనగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త

ఘట్‌కేసార్ రైల్వే స్టేషన్ నుంచి బీబీనగర్ రైల్వే స్టేషన్ మధ్యలో 225/6-8 దగ్గర దిగువ లైన్లఓ గుర్తు తెలియని రైలు బండి క్రింద జారిపడి గుర్తు తెలియని మగ వ్యక్తి సుమారు 60 సం.రాల వయస్సుల గల వ్యక్తి రైలు బండి కింద జారిపడి మరణించి ఉంటాడని రైల్వే పోలీసులు తెలిపారు. మృతుని ఒంటిపై తెల్లని ఫుల్ షర్టు, తెల్లని ఫుల్ బనీన్ ధరించి నీలి రంగు ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడన్నారు. షర్ట్ కాలర్‌పై శివసాయి ట్రైలర్ నర్సాపురం మెదక్ అని వ్రాయబడి ఉందన్నారు. మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ జె.కృష్ణారావు తెలిపారు. మృతుడి గురించి ఆచూకీ తెలిసిన వారు 9848222169, 871256854లకు సమాచారం ఇవ్వాలన్నారు.

## మిత్రుడికి వైద్య చికిత్సకు ఆర్ధిక సహాయం

చిట్యాల రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాల్య మిత్రుడి వైద్య ఖర్చులకు తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మేడి సాయికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. దీంతో అతని వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం అతనితో కలిసి చదువుకున్న ఆ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2011 12 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు వారంత కలిసి సేకరించిన రూ. 35వేలు నగదును బాధితుడికి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ఎస్. జహంగీర్, శ్రీశైలం, మహేష్ కుమార్, నరేష్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐకమత్యానికి, సోదరభావానికి ప్రతీకలు గ్రామోత్సవాలు

నార్కట్‌పల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త



గ్రామాలలో నిర్వహించే గ్రామోత్సవాలు ప్రజల్లో ఐకమత్యానికి, సోదర భావానికి ప్రతీకలుగా నిలుస్తాయని నకారేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.ఆదివారం మడంల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి బోనాల పండుగ ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.సామరస్యంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు.కార్యక్రమంలో నడింపల్లి మహేశ్, బొబ్బలి శ్రవణ్, మల్లేష్, బొబ్బలి దేవేందర్, జెనిగె నాగరాజు, జినుకల కార్తిక్ పాల్గొన్నారు.

## గీర్వాణి పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టణ పరిదిలోని గీర్వాణి పాఠశా చైర్మెన్ కొండ గంగయ్య, ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత ఆద్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికమ్మల వేషదారణలతో కన్నుల పండుగగా పాల్గొన్నారు. చిలిపి చిలిపి చేష్టలతో ప్రేమ, అప్యాయతలకు నిదర్శనం రాధాకృష్ణులు అనే లాగా చిన్నారులు రంగు రంగుల సాంప్రదాయ దస్తులు ధరించి ఉట్టి కొట్టె కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ కోడూరి నాగరాజు, సిరిపురంశ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, కీర్తి ప్రియ, సిరిచందన, అక్షయ, హైమవతి, సంజన,అనూష, అరుణ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చేరితే గూటికి జారితే కాటికి

## -పొట్టకూటికి తప్పని తిప్పలు




**మునగాలప్రభాతవార్త:** చేరితే గూటికి జారితే కాటికి అన్న చందంగా పొట్టికూటి కోసం కూలీలు తప్పని తిప్పలు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళ్తే మునగాల మండలంలో విచ్చలవిడిగా ఆటో డ్రైవర్లు కూలీలను 20 నుండి 25 మంది ఎక్కిస్తూ నిర్లక్ష్యపు ప్రయాణాలు సాగిస్తున్నారు. 50 నుండి 100 ఆటోలు నిత్యం ఇలానే ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. చూపరులను భయాందోళన గురి చేస్తున్నప్పటికీ తోలే వారిలో సంబంధిత అధికారులు మార్పు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. కూలీలు వారి యొక్క జీవన మనుగడకు తప్పనిసరి పరిస్థితుల్లో ఆటోపై వెళ్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్లు విపరీతమైన అతివేగం అజాగ్రత్తతో ప్రమాదాలకు కారకులు అవుతున్నారు. అయినప్పటికీ ప్రమాదపు టంచుల్లో ప్రయాణాలు తప్పడం లేదు. ఇది ఇలా ఉంటే ప్రమాద నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం గమనార్హం. ప్రమాదాలు జరిగిన తర్వాత కంటి చూపు చర్యగా కేసులు రాస్తూ నిబంధనలు గుర్తు చేస్తున్నారు. ముందస్తు చర్యలు చేపట్టకపోడంపై పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిబంధనల ప్రకారం ఆటోలు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు

*నడిగూడెం,ఆగష్టు25,ప్రభాతవార్త :*

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు ఈ నెల 26 నుంచి 28 వరకు హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.12వేలు వ్యవసాయ కుటుంబాలకు ఇస్తామని, ఇచ్చిన హామీ అమలు చేయలేదని అన్నారు. ఇళ్ళులు లేని వ్యవసాయ కార్మికులందరికి ఇంటి స్థలంతో పాటు ఇండ్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలన్నారు. అర్హత కలిగిన పేదలందరికి ఇండ్ల పట్టాలివ్వాలన్నారు. వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచేందుకు కనీస వేతన జీవోను సవరించి అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీల వేతనాలు పెంచాలన్నారు. అర్హులైన వ్యవసాయ కూలీలకు రేషన్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. ఉపాధి హామీ చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు 15 శాతం కేటాయించాల్సి ఉండగా నూటికి 70 శాతం ఉన్నా ఈ రంగాన్ని ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా వ్యవసాయ కార్మిక రంగానికి బడ్జెట్‌లో పెద్ద పీట వేయలేదని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికై మూడు రోజుల పాటు హైద్రాబాద్‌లో శిక్షణ తరగతులు నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నందున కార్మికులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లా కేంద్రంలో సర్టిఫికేట్స్ ఇవ్వాలి

*నడిగూడెం,ఆగష్టు25,ప్రభాతవార్త :*

దివ్యాంగులకు ప్రభుత్వం సర్టిఫికేట్స్‌ను జిల్లా కేంద్రంలోని జారీ చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. దివ్యాంగులకు ఇచ్చే అబ్‌డేట్ సర్టిఫికేట్‌లు హైద్రాబాద్‌లో తీసుకోవాలని అధికారులు పేర్కొనడం సరైంది కాదన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తే దివ్యాంగులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. నిజమైన దివ్యాంగులకు సర్టిఫికేట్స్ ఇవ్వాలని కోరారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా న్యాయం చేయాలని కోరారు. హైద్రాబాద్ వెళ్ళి రెన్యూవల్ చేయించుకోవాలంటే దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో అప్‌డేట్ రెన్యూవల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని అన్నారు. రైల్ పాసుల విషయంలో గుంటూరులో కాకుండా నల్గొండ జిల్లా కేంద్రంలో ఇచ్చేలా చూడాలన్నారు. దివ్యాంగులు గుంటూరు వెళ్ళి రైలు పాసులు తెచ్చుకోవాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్పందించాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*మునగాల ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మునగాల గ్రామానికి చెందిన గుంజ ఎల్లయ్య(70) టీవీఎస్‌పై గ్రామ శివారులో గల పొలం వద్దకు పొలం పని నిమిత్తం వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు చెప్పారు. పొలంలో యూరియా చల్లి ఇంటికి తిరిగి వస్తుండగా బారాత్‌గూడెం సమీపంలో 65వ జాతీయ రహదారిపై సూర్యాపేట వైపు వెళ్ళుతున్న డిసిఎం వెనుక నుండి ఢీ కొట్టింది. తీవ్ర గాయాలపాలైన ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృత దేహాన్ని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రంగా గాయాలు

*నేలకొండపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:*

చెరువుమాధారం గ్రామం నందు ఆదివారం జరిగిన రోడ్డు ప్రమా దంలో అదే గ్రామంకు చెందిన పగిడిపత్తి వీరబాబు (45) అనే వ్యక్తికి తీవ్రంగా గాయ ాలైనాయి. పగిడిపత్తి వీరబాబు బైక్ పై వస్తుండగా అదే సవ ంయంలో ఆటో వచ్చి బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగి ంది. తీవ్రంగా గాయపడిన వీరబాబును వైద్యం నిమిత్తం అంబులెన్స్ వాహనంలో ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు.

# సామాజిక సేవా కార్యమ్రాలు విస్తృతంగా చేపట్టండి

*నేలకొండపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:*



సమాజమే దేవాలయమని, సామాజిక సేవా కార్యక్రమాలను వాసవి క్లబ్స్ విస్తృతంగా చేపట్టాలని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ వి106ఏఉమ్మడి ఖమ్మం జిల్లా సెకండ్ క్యాబినెట్ సమావేశం జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథి ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్‌లో ఈ ఏడాది రెండు వేల క్లబ్స్ పని చేస్తున్నాయని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు ప్రతి క్లబ్ సుమారు రూ.50వేల నుంచి లక్ష వరకు ఆయా క్లబ్‌ల స్థాయిని బట్టి సేవా కార్యక్రమాలు చేసారన్నారు. మార్చి నెలలో రూ.లక్ష 30వేల నోట్ బుక్స్ బీద విద్యార్థులకు దాదాపు రూ.25లక్షల విలువ గల నోట్ బుక్స్ ప్రతి యాక్టివ్ క్లబ్‌కు 100 నోట్‌బుక్స్ చొప్పున అందచేసామని ఆయన చెప్పారు. జూన్ నెలలో డాన్ టు డస్క్ ప్రోగ్రామ్ సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఒక్కరోజు ఇంటర్నేషనల్‌లో ఉన్న ఆల్ క్లబ్స్ సేవా కార్యక్రమం జరిగిందన్నారు. దాదాపు రూ.60లక్షలు విలువ గల నిత్యావసర సరుకులు, కూరగాయల వ్యాపారుస్తులకు తోపుడు బండ్లు, అంధులకు, వికలాంగులకు చేతి కర్రలు, పర్మినెంట్ ప్రాజెక్ట్ క్రింద వాటర్ ట్యాంక్‌లు అందచేసారని ఆయన చెప్పారు. నవంబర్ నెలలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నుంచి ప్రతి క్లబ్‌లో ఒక బీద విద్యార్థికి రూ.5వేలు చొప్పున కోటి రూపాయలు ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా అందచేస్తామని ఆయన చెప్పారు. ఇంటర్నేషనల్ పరంగా ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న సేవా కార్యక్రమాల పట్ల ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు గంగిశెట్టి గంగాధర జగదీష్‌కుమార్, చిదిరాల లింగయ్య, కడవెండి శ్రీనివాస్, రేగూరి హనుమంతరావు, పోలిశెట్టి శివకుమార్, దోసపాటి వెంకటేశ్వరరావు, వైస్ గవర్నర్ దార నరసింహారావు, క్యాబినెట్ సెక్రటరీ గోళ్ళ రాధాకృష్ణమూర్తి, కోశాధికారి మాశెట్టి వరప్రసాదు, గెల్లా జగన్‌మోహన్‌రావు, దారా మల్లిఖార్జునరావు, గౌరవ అతిథి రేగూరి వాసవి, నేలకొండపల్లి నుంచి హోస్ట్ క్లబ్ సభ్యులు కొత్తా రమేష్, దోసపాటి చంద్రశేఖర్, గెల్లా కృష్ణారావు, కొత్తా కరుణ, కొత్తా వెంకటేశ్వరరావు, కొత్తా రాణి, దోసపాటి వెంకటేశ్వరరావు, దోసపాటి అచ్చుతరామయ్య, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్, డిస్ట్రిక్ ఆఫీసర్స్, రీజియన్ చైర్‌పర్సన్స్, క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ వార్త



# గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలి

*నడిగూడెం,ఆగష్టు25,ప్రభాతవార్త :*



రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాలకు, గురుకులాల పక్క భవనాలు నిర్మించాలని విద్యార్థులకు అందజేస్తున్న మెస్ చార్జీలను రూ.1500ల నుంచి రూ.4000లకు పెంచాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. ఆదివారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాటా ్లడారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్మెంట్ ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ, గురుకు లాలలకు రెగ్యులర్ ప్రిన్సిపల్స్‌ను నియమించాలని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో సీట్ల సంఖ్య పెంచాలని, హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు చదువుతున్న విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలన్నారు. నిరుద్యోగ భృతి చెల్లించాలన్నారు. నూతన జిల్లాల్లో ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలలు ఏర్పాటు చేయాలన్నారు. బీసీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అర్హత కలిగిన వారందరందరికి బ్యాంకులతో సంబంధం లేకుండా రుణ సౌకర్యం కల్పించాలని ధనుంజయనాయుడు కోరారు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్థంభం

*నడిగూడెం,ఆగష్టు25,ప్రభాతవార్త :*



మండలంలోని రామాపురం గ్రామ ఎస్సీ కాలనీలో విద్యుత్ స్థంభం వంగి ప్రమాదకరంగా తయారైందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు సార్లు అధికారులకు విన్నవించినప్పటికి స్పందించ లేదన్నారు. ఎప్పుడు విరిగి పడుతుందో అర్ధం కాని పరిస్థితి నెలకొంద న్నారు. డ్రైనేజీ కాలువ మద్యలో విద్యుత్ స్థంభం ఉండడంతో కాలువలో రోజు నీరు ప్రవహిస్తుండడంతో ఎప్పుడు విరిగి పడుతుందేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి కొత్త విద్యుత్ స్థంబాన్ని ఏర్పాటు చేయాలని ప్రజల ఇబ్బందులు తీర్చాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# కేసిఆర్‌ను కలిసిన రెడ్కో మాజీ చైర్మన్

*ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును రెడ్కో చైర్మన్, బిఆర్ఎస్ సోషల్ మీడియా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ ఏరువా సతీష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం కేసిఆర్‌ను కలిసి ఆశీర్వదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి కేసిఆర్‌కు పూల మొక్కను అందజేశారు. కేసిఆర్ కు అత్యంత సన్నిహితుడు అతని ప్రియశిష్యుడు సతీష్‌రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. కాగా ములుగు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ శీలం మధు ఏరువా సీతష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పంచరాయి భూములను పేదలకు పంపిణీ చేయాలి

*జనగామ టౌన్, ఆగస్టు 25 (ప్రభాతవార్త) :* జిల్లాలో ఉన్న ప్రభుత్వ పంచరాయి భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని బీకెఎంయు వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్ డిమాండ్‌చేశారు. వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యవర్గ సమావేశం కామ్రేడ్ జిల్లా అధ్యక్షులు మండల గట్టుమల్లు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా బీకెఎంయు వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్ హాజరయ్యారు. ఈసందర్భంగా గత సమావేశం నుంచి ఈ సమావేశం వరకు మరణించిన కార్మికులకు నాయకులకు కేరళలో మంచుకొండలు విరిగి వందలాది కుటుంబాలు, కార్మికులు చనిపోయిన వారికి రెండునిముషాలు మౌనం పాటించి




శ్రద్ధాంజలి ఘటించి సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 3,4తేదీలలో వేములవాడలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల నిర్ణయాలను వివరిస్తూ సెప్టెంబరు 5న కలెక్టరేట్ల ముందు జరిగే ధర్నాలను అధికసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. అక్టోబర్‌లో సభ్యత్వం పూర్తిచేయాలని, నవంబర్‌లో జిల్లా మహాసభలకు సన్నద్ధం కావాలని నిధి సమకూర్చుకొని సంఘం బలోపేతం చేయాలని, జనవరిలో రాష్ట్ర మహాసభ జయప్రదం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, జిల్లాలోని ప్రభుత్వ పంచరాయి భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకులు పిట్టల కుమారస్వామి, నకీర్త రాములు, బంటు పాండు, దండుగుల ఐలయ్య, బోళ్ల యాదగిరి, సీతారాంనాయక్, వెంకట్‌రెడ్డి, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## మునవత్ గోప్యనాయక్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్


*చందంపేట,25ఆగష్టు,(ప్రభాతవార్త):*



చందంపేట మండలం పాతూరు తండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు మునవత్ గోప్యనాయక్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గోప్యనాయక్‌ను ఆది వారం నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పరామర్శించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ గోప్యనాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మునవత్ బానునాయక్, తదితరులు ఉన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

*చండూరు,25ఆగష్టు,(ప్రభాతవార్త):*



మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మండలంలో ఉన్న 15 గ్రామపంచాయతీలలోని 23 కుటుంబాలకు రూ.69,3,500 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను చండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారం ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలపాలిట వరం అని ,లబ్ధిదారుల తరుపున ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్రపల్లి మాజీ సర్పంచ్ భూతరాజు ఆంజనేయులు,పుల్లెంల కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడు వడ్డేగోని చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల మహోత్సవం

*బచ్చన్నపేట, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :*



పవిత్ర శ్రావణ మాస బోనాల సందర్భంగా ఆదివారం బచ్చన్నపేట మండలకేంద్రంలో, బచ్చన్నపేటలో మండలంలోని పలుకులసంఘాల ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా శివసత్తుల పూనకాలు, విన్యాసాలతో, డప్పుచప్పుళ్ల మధ్య అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు. అమ్మవారికి తమతమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బొమ్మెన రాజయ్యగౌడ్, నల్లగోని బాలకిషన్‌గౌడ్, బొమ్మెన అంజనేయులు, అందె శ్రీనివాస్, వనమైన వెంకటేష్, కక్కెర్ల రాజు, బొమ్మెన భిక్షపతి, బొమ్మెన సందీప్, కక్కెర్ల విజయ్, బూరుగు చంద్రం, కక్కెర్ల ప్రభాకర్, మార్క సత్తయ్య, బండ భాస్కర్, బండ నరేష్, అందె పరుశరాములు, మల్లం కేశవులు, మల్లం బాలు, సంజీవ్, మనీచందర్, గణేష్, అంజి, సతీష్, బాలరాజు, శ్రీను, దివాకర్ భక్తిశ్రద్ధలతో గౌడసంఘం మహిళలు, బంధుమిత్రులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి ఘనస్వాగతం

*దేవరుప్పుల, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :*



నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి –రాజారామ్మోహన్‌రెడ్డి దంపతులు విదేశీ పర్యటన ముగించుకుని ఆదివారం స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందచేసి వారికి ఘనస్వాగతం తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, జిల్లా నాయకుడు తోటకూరి పాండు కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, మండల నాయకులు భాస్కర్, సంపత్, లోడంగి అశోక్, కొంగరి ఉమేష్, గనుపాక నాగరాజు, పులిగిల్ల అఖిల్ దేవ్, వినోద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్టీ కమిషన్ సభ్యులు

*పాలకుర్తి, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలంలోని విస్నూరు గ్రామంలో ఇటీవలే తక్కళ్లపల్లి సోమేశ్వర్‌రావు తల్లి సోమక్క మరణించడంతో బీజేపీ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్ సోమక్క దశదిన కర్మకు హాజరై నివాలులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కర్రా శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాసరావు, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు రామకోటి రాము, మండల మాజీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి నిరంజన్, మండల అధ్యక్షులు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి మారం రవికుమార్, దేవరాజు, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు మహేందర్, ఎస్టీ మోర్చ అధ్యక్షులు రవి, పట్టణ అధ్యక్షులు సంతోష్, నాయకులు రఘు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి యూత్ అధ్యక్షుడిగా నంగునూరి మహేష్

*పాలకుర్తి, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో శాంతినగర్ క్రాంతి యూత్ నూతన కార్యవర్గంను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నంగునూరి మహేష్, గౌరవ అధ్యక్షునిగా పెనుగొండ సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా బెల్లి దిలీప్, ఉపాధ్యక్షులుగా సలేంద్ర శంకర్, బొడ్డున సందీప్, కోశాధికారిగా కమ్మగాని, సుధాకర్, సహాయ కార్యదర్శిగా చిట్యాల సాయి, సలహా కమిటీ గజ్జెల్లి వెంకటేశ్వర్లు, బండి కిరణ్, ఎండి.తాయారు, బండి మధు, పెండ్లి శోభన్‌బాబు, చిట్యాల మధు, గజ్జి సంతోష్‌కుమార్, వంగ అశోక్, సింగ నాగరాజు, బంగ్లా యాకూబ్, జక్కు రాజు, వీరమనేని రాజు, సభ్యులుగా గుల్ల రమేష్, చిలువేరు గజేందర్, కత్తుల ఆంజనేయులు, బండి హరీష్, కమ్మగాని శ్రావణ్‌కుమార్, పెనుగొండ వెంకటేశ్వర్లు, ముత్తోజు రాము, చిలకమారి శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## దేవరుప్పులలో ఘనంగా బోనాల పండుగ

*దేవరుప్పుల, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :*



దేవరుప్పుల మండలకేంద్రంలో బోనాల పండుగ వేడుకలను ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యువత, మహిళలు గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరారు. మేళతాళాలు, డప్పునృత్యాలత మధ్య మహిళలు పెద్దఎత్తున బోనాలతో గ్రామంలో తిరిగి అమ్మవార్లకు పూజలు నిర్వహించి పిల్లాపాపలతో చల్లగా చూడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడనే ఉద్దేశంతోనే పల్లాపై అక్రమకేసులు

*బచ్చన్నపేట, ఆగష్టు 25 (ప్రభాతవార్త) :*



బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై కేసు నమోదు చేయడాన్ని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి తప్పుబట్టారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే ఆయనపై కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్‌పార్టీ నాయకులు భయపడరన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై కేసునమోదు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను బెదిరించే ఉద్దేశంతోనే ఇలాంటి అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి విద్యాసంస్థల పట్ల ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. అనురాగ్ విద్యాసంస్థలు అన్ని అనుమతులతోనే నిర్మాణాలు జరిపామన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి విద్యాసంస్థలకు ఏఐసీటీఈ, జేఎన్‌టీయు అనుమతులు ఉన్నాయన్నారు. నాడుబీఆర్ఎస్ ప్రభుత్వంలోనైనా ఇప్పుడు ప్రతిపక్షంలోనైనా ప్రజల పక్షాన ఒక నిబద్ధత కలిగిన నిజాయితీ కలిగిన ప్రజా ప్రతినిధిగా ఒక ఉద్యమ నాయకుడిగా పనిచేసిన నాయకుడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజాక్షేత్రంలో ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడి సమస్యలను పరిష్కరించడానికి పోరాటం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో ప్రజలే బుద్ధిచెబుతారని అన్నారు.

# నగరంలోని నిరాశ్రయులను పునరావాస కేంద్రాలకు తరలింపు

## బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**

హనుమకొండ, వరంగల్ నగరాల్లో నిరాశ్రయులను గుర్తించి వరంగల్ మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హనుమకొండ పలివేల్పుల, వరంగల్ క్రిష్టియన్ కాలనీలోని పట్టణ నిరాశ్రయులను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించినట్లు జిడబ్ల్యూఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే నేడొక ప్రకటనలో తెలిపారు. సిడిఎంఎ ఆదేశాల మేరకు జిడబ్ల్యూఎంసి మెప్మా అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో శనివారం రాత్రి తిరిగి వరంగల్ రైల్వే స్టేషన్, బస్టాండ్, పోస్టాఫీస్ తదితర ప్రాంతాల్లో 18 మంది నిరాశ్రయులను గుర్తించి క్రిష్టియన్ కాలనీలోనిపట్టణ నిరాశ్రయుల పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందన్నారు. అదేవిధంగా హనుమకొండ బస్టాండ్, చౌరస్తా తదితర ప్రాంతాల్లో 12 మంది నిరాశ్రయులను గుర్తించి పలివేల్పుల లోని పట్టణ నిరాశ్రయుల కేంద్రానికి తరలించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిపిఆర్ఓ రాజేష్, మెప్మా టీఎంసీ రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొని క్షేత్రస్థాయిలో నిరాశ్రయులను గుర్తించారు.



# జిల్లావ్యాప్తంగా బోనాల మహోత్సవాలు

## అమ్మవార్లకు డప్పుచప్పుళ్ల మధ్య బోనాలసమర్పణ

**జనగామ టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త :**



జనగామ జిల్లా వ్యాప్తంగా బోనాల మహోత్సవాలు ఆదివారం సందడిగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లోని గ్రామదేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ, మహంకాళి అమ్మ, ఉప్పలమ్మలకు డప్పుచప్పుళ్లతో మహిళలు బోనాలను అమ్మవార్లకు సమర్పించారు. బోనాల పండుగ సందర్భంగా ఆయా మండలకేంద్రాల్లోని పోచమ్మ దేవాలయాలతోపాటు పలు ఆలయాలను పూలతో అలంకరించారు. మహిళలు తెల్లవారుజామునే మేల్కొని ఇంటిలో బోనాలను బొట్లతో సుందరంగా అలంకరించి పిల్లా పాపలతో కలిసి సందడిగా డప్పుచప్పుళ్ల మధ్య ఆలయాలకు చేరుకొని అమ్మవారికి బోనాలలో తయారుచేసిన నైవేద్యం సమర్పించి, కొత్తబట్టలు పెట్టి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా పిల్లా పాపలు చల్లంగా ఉండాలని, పాడిపంటలు బాగాపండాలని కోరుతూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు గాను మహిళలు పెద్దసంఖ్యలో హాజరు కావడంతో పోచమ్మ దేవాలయంతోపాటు తదితర దేవాలయాలు అన్నీకూడా మహిళాభక్తులతో కిక్కిరిసి పోయాయి. పోలీసులు ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును ఏర్పాటుచేశారు.



# గణేష్ ఉత్సవ మండపాలకు అనుమతులు తప్పనిసరి

## కమిటీల వారికి మట్టేవాడ పోలీసు వారి సూచనలు

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## వరంగల్ మట్టెవాడ ఇన్స్‌పెక్టర్ తుమ్మగోపి



**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్,ప్రభాతవార్త :**

వరంగల్ నగరంలోని గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని రోడ్‌మీద లేదా ప్రజలు నడిచే దారిలో ఇరుకైన వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేయరాదని మండపం వద్ద కనీసం ముగ్గురు వాలంటీర్లు 24 గంటలు అందుబాటులో ఉంటూ గణేష్ మండపం వద్ద నిర్వహించే వాలంటీర్ల పేర్లను మండపం వద్ద ఒక పుస్తకంలో నమోదు చేయాలని మండపాలను గాలి, వానకు కూలిపోకుండా పకడ్బందీగా నిర్మించాలని మండలంలోని ఎలాంటి మండే పదార్థాలు టపాసులు ఉంచరాదు. మండపం పక్కన ఒక డ్రమ్ములో నీటిని అందుబాటులో ఉంచాలి. మండపం వద్ద కేవలం చిన్న పాటి ఒకటి లేదా రెండు బాక్సులను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. అంతేకాకుండా డీజేలకు అనుమతి లేదు. చిన్న బాక్సులు / మైకు కొరకు ఎసిపి కార్యాలయం నుండి అనుమతులు తప్పకుండా తీసుకోవాలని అలాగే మండపం ఏర్పాటు చేసిన స్థలం యొక్క యజమాని అనుమతి మరియు విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పకుండా తీసుకోవాలి. అధిక శబ్దం వచ్చేలా పాటలు అలాగే, భక్తి పాటలను మాత్రమే ప్లే చేయాలి. రాజకీయ ప్రసంగాలు / స్లోగన్స్ లేదా ఏ వ్యక్తిని / వ్యక్తుల సమూహాన్ని రెచ్చగొట్టేలా లౌడ్ స్పీకర్లను ఉపయోగించకూడదు. మండపం వద్ద మద్యపానీయాలు, జూదం లేదా ఏదైనా ఇతర చట్టవిరుద్ధమైన సంఘ వ్యతిరేక పనులకు అడ్డగా ఉపయోగించరాదని మండపం పై కప్పును టార్పాలిన్లతో కప్పాలి. జంతువులు మండపాలలోకి ప్రవేశించకుండా ఉండాలి. మండపాలు వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీటీవీలు అమర్చుకోవాలి. ఏదైనా అత్యవసరం నిమిత్తం డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలి. పై నిబంధనలు అతిక్రమించిన వారికి చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని మట్టేవాడ ఇన్స్‌పెక్టర్ తుమ్మగోపి ఓ ప్రకటనలో తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుదాం

## మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

**గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త**

పార్టీ శ్రేణులందరూ కలిసికట్టుగా పని చేసి స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుదామని మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. గూడూరులోని ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. మాయమాటలు, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు న్యాయం చేయని పరిస్థితిలో గల్లీ నుండి ఢిల్లీదాకా ఇప్పుడు ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, తెలంగాణాలో పదేళ్ల పాటు అభివృద్ధి ఫలాలను అందించిన బిఆర్ఎస్ పార్టీని ఎందుకు పోగొట్టుకున్నామా అని ఇప్పుడు ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. ఆరు గ్యారంటీలకు సంబంధించి ఇంకా అమలు కాని వాటి కోసం ఆయా వర్గాలు ఎదురు చూస్తున్నాయన్నారు. పంట రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. అధికారంలో లేమని పార్టీ శ్రేణులు ఏమాత్రం అధైర్య పడవద్దని, గ్రూపులను ప్రోత్సహించకుండా పార్టీ శ్రేణులందరూ కలిసి కట్టుగా పార్టీకోసం పని చేస్తూ త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా ఏమిటో చూపిద్దామని అన్నారు. మహబూబాబాద్‌కు చెందిన పార్టీ ఎమ్మెల్సీ గ్రూపులను ప్రోత్సహించడం మానుకోవాలన్నారు. జిల్లాలో పార్టీ శ్రేణులకు తాను అండగా ఉంటానని, ఎవరికి ఏ కష్టం వచ్చిన ఆదుకుంటానని శంకర్‌నాయక్ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, వర్కింగ్ ప్రసిడెంట్ జలగం సంపత్‌రావులతో పాటు పలువురు ఆ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# బీసీ న్యాయవాదుల సదస్సుకు తరలిన వరంగల్ న్యాయవాదులు

**హన్మకొండజిల్లా బ్యూరో-ప్రభాతవార్త:**




ఇండియన్ లీగల్ ప్రొఫేషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన బీసి న్యాయవాదుల రాష్ట్ర సదస్సుకు వరంగల్, హన్మకొండ న్యాయవాదులు తరలివాలని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, బార్ అసోసియేషన్ల ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల జీవన్‌గౌడ్, హన్మకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లడే రమేష్, ఐఎల్‌పిఎ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ ఆధ్వర్యంలో న్యాయవాదులు దయాల సుధాకర్, విజేందర్, శ్యామ్, విక్రమ్, కూనూరు రంజిత్‌గౌడ్, సుందర్‌రామ్, సత్యనారాయణరెడ్డి, సురేందర్, గట్టు రవి, సాజిత్, ముకుందరావు, రాజ్‌కుమార్, పిల్లి కార్తిక్, అనిల్, పండుగ శ్రీనివాస్, రామనాథం తదితరులు తరలివెళ్లారు. బీసీల కున్న ప్రధాన సమస్యలైన బీసీ కులగణన, న్యాయ వ్యవస్థలో జనాభా దామాషా ప్రకారం వాటా, మహిళా బిల్లులో బీసీ కోటా, చట్ట సభల్లో వాటా లాంటి ముఖ్యమైన అంశాలపై జరుగు సదస్సుకు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, ప్రొఫెసర్ సింహాద్రి, ఇతర రాష్ట్రాలకు చెందిన సీనియర్ న్యాయవాదులు, ఎన్ బాలన్, వాసంతి, నల్వాడే, వినయక్, ప్రసాదిషా లాంటి ప్రముఖులు ప్రసంగిస్తారని వారు తెలిపారు.

# సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా శ్రీనివాసరావు, బాలమల్లేష్





## రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో ఎన్నిక

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టుపార్టీ(సిపిఐ) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు ఎన్.బాల మల్లేష్ ఎన్నికయ్యారు. మూడు రోజుల పాటు హనుమకొండ జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో వీరిని ఎన్నుకున్నారు. అలాగే నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో వీరిని ఎన్నుకున్నారు. అలాగే రాష్ట్ర కార్య వర్గానికి ఆహ్వా నితులుగా హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతిని ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హనుమకొండలో నిర్మాణ కౌన్సిల్ సమావేశాల నిర్ణయాలను, మీడియాకు విడుదల చేశారు. రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఎన్నికైనా వరంగల్‌కు చెందిన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, మేడ్చల్ జిల్లాకు చెందిన బాలమల్లేష్ విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్‌లో ఏరి పలు బాధ్యతలు నిర్వహించి అంచెలంచెలుగా ఎదిగారు. విద్యార్థి నాయకులుగా పనిచేసిన అనంతరం సిపిఐలో నాటి ఉమ్మడి జిల్లాలకు కార్యదర్శులుగా పనిచేసి కార్యదర్శులుగా ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కొనసాగుతున్న వీరిని సహాయకార్యదర్శులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కే.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, పశ్య పద్మ, బాగం హేమంతరావు, కలవేణ శంకర్, బాలనర్సింహ, ఈటి నర్సింహ, వీఎస్ బోస్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణను కలిసిన టిఎంఎంఎస్ఎం నాయకులు

<u>*చిట్యాల రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:*</u>
ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 30ఏళ్ళుగా ఎస్సీ వర్గీకరణ కోసం జాతిని ఏకం చేసి నిరంతరం చేసిన ఫలితంగానే ఎస్సీ వర్గీకరణను సుప్రీం కోర్టు ఏడుగురితో కూడిన జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాన్నిస్తూ తీర్పునిచ్చిన నేపథ్యంలో తెలంగాణ మాదిగ మహాసంఘం ముంబాయి (టిఎంఎంఎస్ఎం) రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోళ్ళ లక్ష్మణ్ఆద్వర్యంలో ఆసంఘం నాయకులు ఆదివారం మందకృష్ణ మాదిగను హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం నుండి బతుకుదెరువు కోసం ముంబాయికి వలస వెళ్ళిన మాదిగ కులస్తులకు మహారాష్ట్రలోనూ కుల ధృవీకరణ పత్రాలను జారీ ప్రక్రియలో రిజర్వేషన్‌ల అమలు చేసేందుకుగాను కృషి చేయాలని వారు కోరారు. ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన మందకృష్ణ మాదిగ పోరాటాన్ని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకలు గంగడొల్ల రాజారామ్, నల్లూరి బాబు, నాగెల్ల దేవానంద్, పొలిమెర దశరథ, మేకల హన్మంతు, దివాకర్, సుదర్శన్, తిమ్మయ్య, వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు



<u>*చిట్యాల రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:*</u>
నల్లగొండ జిల్లా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను తన స్వగ్రామమైన చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలను భూపాల్‌రెడ్డి హాజరై ముందుగా స్థానిక శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి స్వామివారి వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్‌చేసి పంచిపెట్టారు. పలువురు ఆయనకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సుంకరి ధనమ్మ యాదగిరి గౌడ్, మాజీ సర్పంచి కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి దోటి భిక్షం, నాయకులు సాగర్ల వెంకన్న, హరిప్రసాద్, ఆడెపు బిక్షం, సాగర్ల బిక్షం, సుంకరబోయిన నర్సింహ, సాగర్ల గంగరాజు, వేముల బిక్షం, ఏనాల పురుషోత్తంరెడ్డి, కుంభం నరసింహ, రూపని నరసింహ, ఉయ్యాల లింగస్వామి, జనపాల కృష్ణయ్య, చిన్నపాలెం స్వామి, చింతల రాజు, సాగర్ల శ్రీను, దండంపల్లి భరత్, రొయ్య అంజయ్య, జన్నపాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి అర్చక సమ్రాట్ అవార్డు

<u>*నార్కట్‌పల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త*</u>
మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు డా॥ఉత్తరపల్లి నరసింహాచార్యులుకు జాతీయ స్థాయి అర్చక సమ్రాట్ బిరుదు మరియు అర్చకత్వంలో లైఫ్ టైమ్ అఛీవ్‌మ్మెంట్ అవార్డులు దక్కినవి.ఆదివారం హైద్రాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ మరియు తెలంగాణ సంస్కృతి సాహితి బుక్ ఆఫ్ రాకిర్డు వారు సంయుక్తంగా నిర్వహించిన తెలుగు సంస్కృతి జాతీయ పురస్కారం ప్రధానోత్సవంలో భాగంగా తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాలలోని కళాకారులు, కవులు, రచయితలు, అర్చకులు, పురోహితులు, జ్యోతిష్య నిపుణులకు జాతీయ పురస్కారాలను అందజేశారు. నరసింహాచార్యులు అర్చక వృత్తిలో ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు ఆయనకు అందజేశారు.కార్యక్రమానికి దేవాదాయ శాఖ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం



ప్రభాకర్, రాష్ట్ర టెలిఫోన్ శాఖ మంత్రి రవీందర్ రావు, ఆధ్యాత్మిక గురువు దవజ్ఞ శర్మ, నవలా రచయిత సూరేపల్లి విజయ, మారేపల్లి నర్సింహాయార్యులు, రాజోలి పురింధర్, జోగులాంబ దేవాలయ కార్యదర్శి వ్యవస్థాక అధ్యక్షుడు గౌరి శంకర్, దత్తాత్రేయ చారి, కవులు, రచయితలు, కళాకారులు, అర్చకులు, పౌరోహితులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి సహకరిస్తా - ఎమ్మెల్యే వేముల

<u>*నార్కట్‌పల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త*</u>
గ్రామ దేవతల ఆలయాలు గ్రామాలకు రక్షగా నిలుస్తాయి వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి గ్రామం లోని పెద్దమ్మ తల్లి బోనాలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి చిన్ననారాయణపురం రోడ్డులో గల అమ్మవారి దేవ స్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్థులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో బత్తుల ఉషయ్య, దూదిమెట్ల సత్తయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, భరత్, పట్టణ యాదవ సంఘం నాయకులు ఇట్టబోయిన మహేశ్, మట్టిపల్లి శ్రీను, మేడ బోయిన రాంబాబు, నాగ, నడింపల్లి నడింపల్లి నాగరాజు, మల్లేష్, నరేష్, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘన సన్మానం

<u>*చొప్పదండి ప్రభాతవార్త:*</u>
మండల పరిదిలోని రుక్మాపూం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేసి వృత్తి రీత్యా వేరొక చొటుకి బదిలిపై వెళ్లిన గ్రామకార్యదర్శి మహితాబ్, అగ్రికల్చర్ ఎఇఒ ప్రస్నకుమార్, ఎఎన్ఎమ్ లక్ష్మి సేవలను గుర్తించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు ముద్దసానిరంగన్న, ఉపసర్పంచ్ చిరంజీవి, మాజీ వార్డు సభ్యులు దొంతిసారపు సంపత్, నెరుమట్ల మోహన్, తాటికొండ రవి, సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

<u>*నార్కట్‌పల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త*</u>



ఇటీవలి పలు కారణాల చేత బాధలో ఉన్న పలువురిని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పరామర్శించారు.స్వల్ప అనారోగ్యానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న నార్కట్‌పల్లి మాజి సర్పంచ్ పుల్లెంల అచ్చాలును కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసకున్నారు. మండలంలోని అక్కెనపల్లి గ్రామ మాజి సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్ తండ్రి మాదాసు సత్తయ్య ఇటీవలి మృతి చెందగా వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన యాపాల లింగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, జెరిపోతుల భరత్, నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి , సైదులు, మట్టిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్‌గా పొలిమేర నర్సింహ

<u>*చిట్యాల రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:*</u>
చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన పొలిమేర నర్సింహ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్‌గా నియమితులయ్యారు. నల్లగొండలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ



ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు చేరుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తనపై నమ్మకం తో బాధ్యతలు ఇచ్చిన ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్ నియామాకానికి సహ కరించిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శులు పోతేపాక సాంబయ్య, మాస శ్రీనివాస్, మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన లింగస్వామి, మండల పార్టీ పొట్లపల్లి నరసింహ గౌడ్, నాయకులు, పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిట్యాల రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రూపని రవి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో రవి కుటుంబానికి ఆర్థిక చేయూతనందించేందుకు అతడి స్నేహితులు ముందుకు వచ్చారు. వారంతా కలిసి సేకరించిన రూ. 60వేలు నగదును



మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు జన్నపాల శ్రీను, పాకాల సత్యనారాయణ, చెరుకు వెంకన్న, రవి, రాజు, స్వామి, పరమేష్, రమేష్, బాబు, స్వామి, గణేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

**పాశం సురేందర్‌రెడ్డి**

## ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు

*మర్రిగూడ,25ఆగష్టు,(ప్రభాతవార్త):*

దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని మునుగోడు నియోజకవర్గ ఫ్లోర్ లీడర్ ,మర్రిగూడ మాజీ జిల్లా ప్రాదేశిక సభ్యులు పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. మర్రిగూడ మండలం ఖుదాబక్షపల్లి గ్రామంలో గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన ముత్యాలమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను ఘనంగా ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బిసి కాలనీ,హరిజనవాడల్లో కొలువై ఉన్న ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ,బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గతంలో గ్రామ హరిజనవాడలలో తన సొంత ఖర్చులతో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు పాశం సురేందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.అనంతరం సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముత్యాలమ్మ అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,పంటలు సమృద్ధిగా పండాలని



కోరారు.భవిష్యత్తులో గ్రామంతోపాటు మండలాన్ని మరింత అభివృద్ధికి కృషి చేయ నున్నట్లు తెలిపారు.బోనాల ఉత్సవాలలో ప్రజలు ఊరేగింపుగా పోత రాజుల ఆటలతో భక్తి శ్రద్ధలతో బోనాలను తీసి అమ్మవారికి సమ ర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మ, గిరీష్, పందుల పాండుగౌడ్, యాదమ్మ, జావీద్,నాగరాజు,కారింగు నర్సింహ, శేఖర్,జంగయ్య, బొద్దవల్లి సైదులు,పాండు,యువజన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్ఓఆర్ చట్టంతో అన్నదాతల్లో ఆశలు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వము హామీ ఇచ్చింది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో గతంలో తెల్ల కాగితాల మీదనే భూముల అమ్మకాలు కొనుగోలు జరిగాయి. రిజిస్ట్రేషన్ చేయించుకొని వారు ఎంతోమంది ఉన్నారు. ధరణికి ముందున్న ఆర్ఓఆర్ చట్టంలో సాదా బైనామాలతో పట్టాలు కూడా చేశారు. ధరణి వచ్చిన తర్వాత సాదా బైనామాలు ఆగిపోయాయి. మీసేవ కేంద్రాలు సాదా బైనామాలకు సంబంధించి రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. గత ప్రభుత్వము నిర్లక్ష్యంతో సాదా బైనామాల రిజిస్ట్రేషన్ నిలిచిపోయింది. ఆ తర్వాత శాసనసభ, లోక్సభ, ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో సాదా బైనామాలను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్య తీవ్రతను గుర్తించి కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చి సాదా బైనామాలను అందులో పొందుపరచడంతో రైతుల కష్టాలు గట్టెక్కాయి. సాదా బైనామాలకు సంబంధించి సూర్యాపేట జిల్లాలో 8,564 మంది రైతులు, నల్లగొండ జిల్లాలో 13,080 మంది రైతులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 3,786 మంది రైతులు ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నారు. ఇది ఇలా ఉండగా రైతులకు భూమి ఉండి యాజమాన్య హక్కులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. అదేవిధంగా రుసుము లేకుండానే పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేసేలా చట్టంలో మార్పులు తేవాలని కోరుతున్నారు. భూ యజమానుల వారసుల అంగీకారము నిబంధనలను తొలగించాలని కోరుతున్నారు. సెక్షన్ 6 ప్రకారం ఆర్డిఓ స్థాయి అధికారి క్షేత్రస్థాయి విచారణ చేపట్టి నిర్దేశిత రైతులకు యాజమాన్య హక్కులు కల్పించే వీలు కల్పించారు. దరఖాస్తుదారులు రుసుము చెల్లించాలి. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు మాత్రమే కొత్త చట్టం ప్రకారము న్యాయం జరగ నుంది. కొత్తగా దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించలేదు. కొత్త ఆర్ఓఆర్ చట్టం అమల్లోకి వస్తే పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించ బడతాయి. పాత రెవెన్యూ చట్టం రద్దు అయిన తర్వాత అందుకు అను గుణంగా చేపట్టే సాదా బైనామాల క్రమబద్ధీకరణ ప్రక్రియ నిలిపివేయాలని రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం ప్రకటించాల్సి ఉంది. ఏది ఏమైనాప్పటికీ కొత్త ఆర్ఓఆర్-24 అమలు చేసి తీరేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. దీంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# అపన్న హస్తం కోసం ఎదురుచూపు

*తుంగతుర్తి, ఆగస్టు 25 (ప్రభాతవార్త):*

మండలంలోని కర్విరాల గ్రామానికి చెందిన వగలగాని మహేష్ ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నాడు. యూత్ గ్రామ ప్రజలు రూ.45వేల ఆర్థిక సహాయం అందజేశారు. అసలే పేదరికం, చిన్నతనంలోనే మహేష్ తండ్రిని కోల్పోయాడు. తల్లి, కొడుకు కూలి పనిచేసుకుంటూ చెల్లే పెళ్లి చేశారు. మహేష్ కుటుంబ కష్టాలు, బాధలు తెలుసుకొని బ్రతుకు దెరువు కోసం చెన్నై వెళ్లారు. మహేష్ బియ్యం షాపులో పనిచేస్తున్నాడు. తల్లి ఇండ్లలో పనిచేసుకుంటున్నారు. మంచిగా ఉంటున్న సమయంలో మహేష్ పెళ్లి కూడా చేసుకున్నాడు. ఇంతలో మాయదారి జబ్బు మహేష్ వెంట పడింది. మహేష్‌కి రెండు కిడ్నీలు ఒకేసారి చెడిపోయి... చెన్నైలో పలు హాస్పిటల్‌లో తిరిగిన లాభం లేక సొంత గ్రామానికి వచ్చారు. హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో రెండు నెలల పాటు ఉన్న కిడ్నీ దొరక్క, డయాలసిస్ వరకె రెండు సార్లు పెట్టుకోవాలని అని చెప్పడంతో అక్కడి నుండి సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి వచ్చారు. కొన్ని రోజులకు ఆరోగ్య క్షీణిస్తూ ఉండటంతో వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయాలని చెప్పడం జరిగింది. మహేష్ భార్య విడాకులు ఇచ్చి వెళ్లి పోయింది. తల్లి కూలి పనులకు వెళ్తూ కొడుకుని కాపాడుకుంటూ వస్తుంది. అతని తలరాత ఏమో కాని



తల నొస్తుందని హన్మకొండ హాస్పిటల్‌కి వెళ్తే బ్రెయిన్‌లో మచ్చ అని చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో తల్లి కొద్ది రోజులకి కడపులో మంట, ఛాతిలో నొప్పి అని హాస్పిటల్‌కి వెళ్తే గుండె సాగిందని డాక్టర్ చెప్పడంతో దిక్కులేని స్థితిలో కుటుంబం, కొడుకునీ కాపాడుకోవడం కోసం తల్లి దాతల సహాయం కోసం ఎదురుచూస్తుంది. దయచేసి కన్న తల్లి బాధ అర్థం చేసుకొని తోచిన సహాయం చేయగలరని మనవి చేస్తున్నారు. ఫోన్ అండ్ గూగుల్ ఫే నెంబర్ 9618278911కు చేయాలని కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో విధుల పట్ల నిర్లక్ష్యం
# ఆరుగురు సిబ్బంది సస్పెండ్

మొదటి పేజీ తరువాయి

*దేవరకొండ, ఆగస్టు 25, (ప్రభాతవార్త):*

విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో పాటు విచారణలో విధులకు గైర్హాజరైనట్లు తేలడంతో దేవరకొండ పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో 4శానిటరీ సూపర్వైజర్లు ఏ. అభిషేకం, జి.అజయ్ కుమార్, ఎన్. అమృత, జె.సీతారాం నాయక్, 2 శానిటరీ వర్కర్లు జ్యోతి, పి. కృష్ణవేణి అను సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు ఆస్పత్రి ఇంచార్జి సూపరిండెంట్ డాక్టర్ మంగ్తా నాయక్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం జిల్లా అధనపు కలెక్టర్ పూర్ణచంద్రరావు ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేయడంతో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండడంతోపాటు ఆసుపత్రి ప్రాంగణంలో దుర్వాసన వెదజల్లి చెత్త కనిపించింది. సిబ్బంది పనితీరు సరిగా లేకపోవడంతో ఇష్టారీతిని వ్యవహరిస్తూ విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించారనే విషయాన్ని గుర్తించిన అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు డాక్టర్ మంగ్తా నాయక్ ఈ సందర్భంగా తెలిపారు.




# సన్ ఎడ్జ్ ఆర్గానిక్ సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*నాగార్జునసాగర్ 25 (ప్రభాతవార్త)*



నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని బాల విహార్ దగ్గర బాదం సీత వెంకటరెడ్డి నివాసంలో సన్ ఎడ్జ్ ఆర్గానిక్ సూపర్ మార్కెట్‌ను ఆదివారం నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రసాయ నాలతో పండించిన లేదా తయారు చేసిన పదార్థాలను వాడడం ద్వారా వినియోగదారులు అందరూ అర్థం కాని రోగాల బారిన పడు తున్నారన్నారు. ఆర్గానిక్ ఆహార పదార్థాలు వాడడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సన్ ఎడ్జ్ కంపెనీ ప్రతి నిధులు విగ్నేష్ వన్, కుకుడాల శ్రీనివాస్, చెరుకు సందీప్, కుకుడాల మల్లిఖార్జున రావు, అనిల్, నరసింహ, సల్మాన్ షరీఫ్, డాక్టర్ శ్రీనివాస్, మంగుతా, స్థానిక నాయకులు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, వైన్స్ ప్రసాద్, శంకర్, పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నాడు పెద్ద సమస్య
# నేడు ఎమ్మెల్యేతో పరిష్కారం

*మర్రిగూడ,25ఆగష్టు,(ప్రభాతవార్త):*




మునుగోడు నియోజకవర్గం,మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో కనగల్ నుండి మాల్ రహదారి గుంతలమయమై ప్రయాణికులకు ఇబ్బందిగా మారడంతో అటువైపుగా వెళుతున్న మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గుంతలమయమైన రోడ్డును చూసి వెంటనే ఆర్అండ్ బి అధికారులను గుంతలు పూడ్చాలని దేశించారు. దీంతో సంబందిత అధికారులు యుద్ధప్రాతిపదికన లెంకలపల్లి గ్రామంలో గుంతలమయంగా ఉన్న రోడ్డును పూడ్చివేశారు. నియోజకవర్గంలో ఏ ఇబ్బంది ఉన్నా ,ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు.

# బాధిత పారిశుధ్య కార్మికుడికి ఆర్థిక సహాయం అందజేత

*త్రిపురారం,25ఆగష్టు,(ప్రభాతవార్త):*



మండలంలోని కంపసాగర్ గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు మైనం పెంటయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడ్డాడు.హైదరాబాద్‌లో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న పెంటయ్యను గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొండ భాస్కర్ పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని కుటుంబ సభ్యులను కోరారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మైనం నాగయ్య,వరంగి నాగరాజు, వెంకన్న, కోటయ్య,శీను, యాదగిరి, సైదులు,మహేష్,లక్ష్మణ్,తదితరులు ఉన్నారు.

# మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వీరేశం

*కేతేపల్లి, ఆగస్టు 25, (ప్రభాతవార్త):*

కేతేపల్లి మండలం బండపాలెం గ్రామానికి చెందిన బుచ్చాల ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# అలరించిన జానపద కళాకారుల సంబరాలు

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 25 ప్రభాతవార్త

తెలంగాణ జానపద కళాకారుల సంబరాల కార్యక్రమాలు రెండవరోజు అంబరాన్నంటాయి. ఆహుతులను ఆకట్టుకున్నాయి. స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ జానపద కళాకారుల సంబరాల కార్యక్రమం రెండవరోజు ఆదివారం అన్నమయ్యభజన మండలి గాయకులు, సీనియర్ కళాకారుడు చప్పిడి భిక్షం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా కళాకారులు సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీపెద్దిరెడ్డి గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగస్థల కళా ప్రదర్శనలకు ప్రజాదరణ కరువైందని రాష్ట్ర ప్రభుత్వం కళాకారులు తమ ప్రదర్శనలు నిర్వహించు కునేందుకు అవకాశాలు కల్పిస్తూ ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహించే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అర్హులైన వారికి పెన్షన్ సౌకర్యం, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ప్రదర్శించిన కూచిపూడి, భరత నాట్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. అలాగే రంగస్థలం కళాకారులచే ప్రత్యేకంగా ప్రదర్శించినటువంటి బోనాల జాతర, బతుకమ్మ జాతర, నృత్య ప్రదర్శనలు, దొంతగాని సత్యనారాయణ వేసిన యమ లోకంలో భూలోకం, పాపులు నాటిక నేటి సమాజ విలువలను తెలియజేసింది. ఈ కార్యక్రమంలో గుండా రమేష్‌బాబు, మఠంపల్లి మాజీ జడ్పీటీసీ, కళాకారుడు బాణోతు జగన్‌నాయక్, ధర్మూరి వెంకటేశ్వర్లు, దాసరి సుకన్య, జొన్నలగడ్డ గోవిందు, ఉండేటి కిశోర్, ఇట్టిమళ్ల వినోద్, చుట్టగుండ్ల నాగయ్య, భద్రాచలం మణిదీప్, డ్యాన్స్ మాస్టర్ వీరబాబు, నాంజి తదితర కళాకారులు పాల్గొన్నారు.





## సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

-సంకినేని వెంకటేశ్వరరావు

ప్రభాతవార్త, సూర్యాపేట:

ఆదివారం భారతీయ జనతా పార్టీ సూర్యాపేట పట్టణం, సూర్యాపేట మండల సభ్యత్వ నమోదు కార్యక్రమ వర్క్ షాప్‌ను పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వమించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ.. సెప్టెంబర్ మొదటివారం నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ బీజేపీ సభ్యత్వ ఇన్చార్జిలుగా రంగినేని లక్ష్మణరావు, గోగుల రమేష్, సలిగంటి శ్రీనివాస్, నూకల శైలేందర్‌ను నియమించారు. సూర్యాపేట మండల సభ్యత్వ ఇన్చార్జిలుగా ఉప్పు శ్రీనివాస్, జ్యోతుల యుగేందర్, పలస వెంకన్న, రవిలను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహా, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి.అబీద్, జిల్లా సీనియర్ నాయకులు వెన్న చంద్రా రెడ్డి, మండల అధ్యక్షులు వెన్న శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వీర్లపాలెంలో మెగా వైద్యం శిబిరం

-ప్రైవేట్ అసుపత్రులు సేవా దృక్పథంతో ముందుకు రావాలి

-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఆగస్టు 25 ప్రభాతవార్త

విష జ్వరాలతో అల్లాడుతున్న పల్లె జనాలకు, స్వస్థత చేకూర్చేందుకు ప్రైవేట్ అసుపత్రులు సేవా దృక్పథంతో ముందుకు రావాలని,కొన్ని గ్రామాలను ఎంచుకొని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) కోరారు. ఆదివారందామరచర్ల మండలం వీర్లపాలెంలో మ్యాక్స్ కేర్ అసుపత్రి సహకారంతో చక్రటీవీ ఎండి కొండా లక్ష్మణ్‌గౌడ్ ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్నిడిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులు వచ్చాక ఇబ్బంది పడడం కంటే, వ్యాధులకు కారణమైన దోమలను అరికట్టాలని, పరిసరాల పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వర్షాకాలం కావడంతో ప్రతి గ్రామంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయని,ఈ తరుణంలో ప్రైవేట్ అసుపత్రులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలను అనారోగ్యాల భారీ నుండి కాపాడాలని కోరారు. సేవా దృక్పథంతో ఏర్పాటు చేసిన లక్ష్మణ్‌గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గ్రామస్తులకు హెల్త్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, డిసిసి కార్యదర్శి కొర్ర నాగునాయక్, తాజా మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు చల్లా అంజిరెడ్డి, అర్.నాగునాయక్, నర్సింహారెడ్డి, బూసిరెడ్డి జానకిరెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బోనాల పండుగ..ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ, ఆగస్టు 25 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డ శివారులోని పందిర్లపల్లి చెరువు కట్ట ముత్యాలమ్మతల్లికి, యాద్గార్‌పల్లిలోని ముత్యాలమ్మతల్లికి బోనాలజాతర కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అమ్మవార్ల దేవాలయాలలోప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలను చల్లగా చూస్తూ, కోరిన కోరికలు నెరవేర్చే గ్రామ దేవతలకు ప్రతిఏడాది అన వాయితీగా శ్రావణ మాసంలో బోనాలు సమర్పించడం అనాదిగా సాంప్ర దాయంగా కొనసాగుతుందన్నారు. ఈ జాతరలో కులమతాలకతీతంగా ఐక్యమత్యంతో అమ్మవారికి బోనాలు సమర్పించడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి దీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, చిలుకూరి బాలు, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఓకేషనల్ కోర్సులో స్పాట్ అడ్మిషన్లు

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 25:

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల అనుముల యందు ఓకేషనల్ కోర్సులలో స్పాట్ అడ్మిషన్లను నేడు సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్వీకరించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్స్ట్రక్షన్ టెక్నాలజీ, ఫార్మా టెక్నాలజీలో సీటు కావాల్సిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. కన్స్ట్రక్షన్ టెక్నాలజీలో ఎస్సీ 5, ఫార్మా టెక్నాలజీలో ఎస్సీ 3, ఓసీ 1, ఎస్టీ 1 ఉన్నట్లు మిగితా వివరాలకు 7995010667, 7989594519 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి


హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 25:



సాగర్ నియోజకవర్గంలో ఆదివారం ఇవిద కార్యక్రమాల్లో పాల్గొనడానికి నియోజక వర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి వెళ్తుండగా హాలియా సెంటర్‌లో వేగంగా వెళ్తున్న ట్రాక్టర్ ఒక వ్యక్తిని ఢీకొట్టి గాయపరిచి వెళ్లడం జరిగింది. ఈసందర్భంగా దారి వెంట వెళ్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి తక్షణమే కారు ఆపి గాయపడిన వ్యక్తి దగ్గరకు వెళ్లి యోగక్షేమాలు, ఆరోగ్యం గురించి తెలుసుకొని దగ్గర్లో ఉన్న ప్రైవేటు అస్పత్రికి తీసుకెళ్లమని కార్యకర్తలను ఆదేశించారు. ఆపదలో అపన్న హస్తము అందించే ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అని పలువురు కొనియాడారు.

## వివాహా రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 25:



అనుముల మండలం వీర్లగడ్డతండాకు చెందిన జటావత్ శంకర్‌నాయక్ కుమారుడు రమేష్‌నాయక్ రాధికల వివాహా రిసెప్షన్‌లో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఆయన వెంట తాజా మాజీ సర్పంచ్ సంధ్యరామునాయక్, సీనియర్ నాయకులు మనాది పురుషోత్తంయాదవ్, పసుల ప్రసాద్‌యాదవ్, మనాది శేఖర్‌యాదవ్, కూన్‌రెడ్డి లింగారెడ్డి, మాలే సత్యంరెడ్డి, భీమానాయక్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిట్టాను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్‌రావు

బీబీనగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త



అనారోగ్యం కారణంగా గత కొద్ది రోజులుగా బాదపడుతూ హైద్రాబాద్‌లోని యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలక్రిష్టారెడ్డిని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పాడి కౌషిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిలు ఆదివారం ఆస్పత్రిని సందర్శించి పరమార్శించారు. వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అదే విధంగా జిట్టా బాలక్రిష్టారెడ్డి కుటుంబ సభ్యుల తోను హరీష్‌రావు మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, జిట్టా కోలు కుంటున్నారని డాక్టర్లు తెలిపినట్లు సూచించారు.



# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి

## రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్




మిర్యాలగూడ, అగస్టు 25 ప్రభాతవార్త

ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగులకు ఎలాంటి మేలు చేయని కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీమ్(సిపిఎస్)ను రద్దు చేయాలనిపెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుంటే జిపిఎస్, యునైటెడ్ పెన్షన్ స్కీమ్(యుపిఎస్) అంటూ మరోసారి ఉద్యోగులను మోసం చేయాలని చేస్తున్న మోడి సర్కార్‌పై ఉద్యోగులందరూ సంఘటీతంగా ఉద్యమించాలని రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శినాగవెల్లి ఉపేందర్ అన్నారు. అదివారం స్థానిక సంఘ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ ఎంప్లాయ్ కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్‌విధానాన్ని ఉద్యోగులందరూ కోరుకుంటున్నారని దేశ వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఖాతా నుండి కోట్ల రూపాయల సొమ్మునుకార్పొరేట్లకు అయాచితంగా అప్పగిస్తూ పెట్టుబడి దారి వ్యవస్థను పెంచి పోషిస్తున్న మోడీ సర్కార్ గ్యారెంటి లేని స్కీమ్‌లతో ఉద్యోగులను మోసగించాలనిచూస్తుంటే సహించలేది లేదన్నారు. సిపిఎస్ విధానంతో ఉద్యోగులకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అధికారంలోకి వచ్చినరాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, చత్తీష్‌గడ్, జారజన్ఖాండ్ రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ప్రతిపాదించడంతో పాటు, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఫంకజ్‌రెడ్డి, కొరివి కృష్ణ, విజయ్, ఫారూఖ్, ఉదయ్, శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన బిసిలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

## వెంకన్నయాదవ్



మిర్యాలగూడ, అగస్టు 25 ప్రభాతవార్త

దేశ జనాభాలో 56శాతం ఉన్న బిసిలకు కేవలం 25శాతం రిజర్వేషన్లు అమలు చేయడం శోచనీయమని బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సర్నాల వెంకన్నయాదవ్ అన్నారు. అదివారం స్థానిక యాదవ సంఘం భవనంలో మండల కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించిన బిందేశ్వరప్రసాద్ మండల్ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిందేశ్వర్‌ప్రనసాద్ మండల్ దేశంలోని అనేక ప్రాంతాల్లో పర్యటించి ఓబిసిలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు 27 సిఫారసులతో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని, దానిని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సా ర్యం చేస్తుందనా న్నరు. ప్రజా ్ర పతినిధులుగా చట్ట సభలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు అయితే వారి ప్రాతినిద్యం ఉండేదన్నారు. జనాభా ధామాషా ప్రకారం మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేయకుంటే ఓబిసిలు పోరాటానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సంఘండివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయాదవ్, జిల్లా ప్రధానకార్యదర్శి అశోక్, పట్టణ సంఘం అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్, కార్యదర్శి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర నాయకులు కాశీయాదవ్, నాగరాజు, సురేష్, కోటయ్య, నడ్డి శివకృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై రివ్యూ పిటిషన్ వేశాం

తిరుమలగిరి ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ ఏబిసిడిపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రివ్యూ చేయాలని పిటిషన్ వేశామని ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి మన మాల ఉపకులాల నాయకులు తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ చెప్పారు. ఆదివారం తిరుమలగిరిలో మాలల ముఖ్య నాయకులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొన్న భారత్ బంద్‌లో చాలా మంది ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బందులో పాల్గొన్న మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో తిరుమలగిరి మున్సిపాలిటీ మాల మహానాడు అధ్యక్షులు గంట లక్ష్మణ్, ఉపాధ్యక్షులు సందీప్, మాల నాయకులు కాటమల్ల మాణిక్యరావు, మద్దెల ప్రభుదాస్, గంట యాకూబ్, సాల్మన్, గడ్డి దిలీప్, దావీద్, బాబు, రూబెన్, సిహెచ్.రంజిత్, మద్దెలదీప్, కిరణ్, తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రభుత్వ కార్యాలయాల భవనాలు మంజూరు చేయాలని సీఎంను కోరిన ఎమ్మెల్యే

తిరుమలగిరి ప్రభాతవార్త:



తుంగతుర్తి నియోజకవర్గంలోని మద్దిరాల, నాగారం, అడ్డగూడూరు మండలాలలో ప్రభుత్వ కార్యాలయాల పక్క భవనాలను మంజూరు చేయాలని ఆదివారం హైదరాబాదులోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మందుల సామేలు కోరుతూ వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన మూడు మండలాలు నాగారం, మద్దిరాల, అడ్డగూరులను గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన అద్దె భవనాలలో ప్రభుతన పాలనా సాగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనాలను మంజూరి చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## శ్రీసూర్యదేవునికి ఘనంగా సహస్ర నామ అర్చనలు

మేళ్లచెరువు ఆగష్టు 25 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా సిమెంట్ కాలనీలో గల శ్రీకోదండ రామాలయంలో శ్రావణ ఆదివారం భాను సప్తమి సందర్భంగా సూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, పల్లకీ సేవలు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, గుడి సేవ లు, దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, కొంకపాక శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, శ్రీరామచంద్ర మూర్తితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డిసిఎంను ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు ప్రమాదంలో క్లీనర్ మృతి

మిర్యాలగూడ, అగస్టు 25 ప్రభాతవార్త



అగి ఉన్న డిసిఎంను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందిన ఘటన అదివారం తెల్లవారుజామున వేములపల్లి మండలం శెట్టిపాలెం రైస్‌మిల్లుల సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మార్నింగ్ స్టార్ ప్రైవేట్ బస్సు శనివారం రాత్రి27మంది ప్రయాణికులతో బాపట్ల నుండి హైద్రాబాద్‌కు బయలుదేరింది. కాగా మండలంలోని మహర్షి రైస్‌మిల్లు సమీపంలో రోడ్డుపక్కనే పార్కింగ్ చేసిన డిసిఎంను వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సు ముందు భాగంలో కూర్చున్న క్లీనర్ దావాల దావీద్(40)కుబలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. కాగా బస్సులో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలు కావడంతో ప్రథమచికిత్స అందించి వేరొక బస్సులో గమ్యస్థానికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. మృతుడి భార్య సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## టైర్ పగిలి బోల్తా పడిన బస్సు..ప్రయాణికులకు తప్పిన ప్రమాదం

మిర్యాలగూడ, అగస్టు 25 ప్రభాతవార్త

టైర్ పగిలి ప్రమాదవశాత్తు ప్రైవేట్ బస్సు బోల్తాపడిన సంఘటన వేములపల్లి మండలకేంద్రంలో అదివారం తెల్లవారుజామునచోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఎల్‌విఅర్ ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు జగిత్యాల నుండి దర్శి వైపు30మంది ప్రయాణికులతో బయలుదేరింది. కాగా మండల కేంద్రానికి చేరుకోగానే బస్సు ముందు టైర్ పగలడంతో అదుపు తప్పి డివైడర్‌దాటుకొని రోడ్డుకు అవతల వైపు వెళ్లి పల్టీకొట్టింది. కాగా ప్రమాదంలో స్వల్ప గాయాలు కావడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.ప్రయాణికులను వెంటనే వేరే వాహనంలో గమ్యస్థానాలకు పంపించారు.



# లక్ష్మీ కటాక్షం లేని సరస్వతీపుత్రులకు జిఎంఎస్ ట్రస్ట్ సాయం

**-ట్రస్ట్ చైర్మన్ గౌస్ మియాకు పలువురి అభినందన, సత్కారం**

**-జిఎంఎస్ ట్రస్టు సేవలు అభినందనీయం, ఆదర్శమన్న మాజీ ఎంఈఓ బల్ల దామోదర్**

రాజాపేట ప్రభాతవార్త:




లక్ష్మీ కటాక్షం లేని సరస్వతీపుత్రులకు తమ వంతు బాధ్యతగా ఆర్థిక సాయం అందించి అవసరమైన ప్రోత్సాహం సహకారం అందించేందుకు ఆవిర్భవించిన జిఎంఎస్ ట్రస్టు సేవలు అభినందనీయమని ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఎండి గౌస్మియా ఆదర్శ ప్రాయుడని మాజీ ఎంఈఓ బల్ల దామోదర్ అన్నారు. రాజాపేట హైస్కూలో ఆదివారం జిఎంఎస్(గౌస్ సార్ మాజీ స్టూడెంట్స్) ట్రస్ట్ తరపున రాజాపేట సరస్వతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన 8 మంది స్టూడెంట్స్‌కు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పు, రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఊట్కూరు ఉద్విక్ బీటెక్ చదువుతున్న స్టూడెంట్‌కు 15వేలు, ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థిని అక్కినపల్లి సింధుకు 10వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్, గుర్రం పాండు, రేగు సిద్ధులు, సంగేమ్ మధు, ఠాగూర్ స్వరణ్ పాల్ సింగ్, నీలం నాగరాజు, ఊట్కూరు సతీష్, మంచాల శైలజ, రంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండి గౌస్ మియాను శాలువాతో సత్కరించి అభినందనలతో కృతజ్ఞతలు చెప్పారు.

# అనుకున్నదొక్కటి అయిందొక్కటి

**-కాంగ్రెస్ వచ్చింది కాలం పోయిందంటున్న రైతులు**

**-ఆలేరు వ్యాప్తంగా త్వరలో రైతు ఉద్యమ కార్యాచరణ**

**-మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి స్పష్టీకరణ**

రాజాపేట ప్రభాతవార్త:



ప్రజలు రైతులు అనుకున్న దొక్కటి అయింది ఒకటి కావడంతో 8 నెలల్లోనే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వంను ఈసడించుకుంటున్నారని, రాజాపేట మండలానికి కాల్వల ద్వారా చెరువులను, సాగునీటిని రప్పించే అవగాహన లేని నాయకులు ఆలేరులో ఉన్నారని, అవసరమైతేఏ రైతుల ప్రజల క్షేమం కోసం తాము అవగాహన కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హితవు పలికారు. ఆదివారం రాజాపేటలో ఆమె మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి మాయమాటలతో ప్రజలు రైతులు మోసపోయారని, దీంతో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ ఉన్న చందంగా ఉందన్నారు. అవగాహన లేని ఆలేరు కాంగ్రెస్ నాయకులు గంధమల్ల ప్రాజెక్ట్ కోసం మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. కేవలం రాజాపేట మండల సమస్యలు మాత్రమే మాట్లాడుతున్నట్లు ఆలేరు నియోజకవర్గ సమస్యలు అనేకం ఉన్నాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచులు బోళ్ల కొండల్ రెడ్డి, జూలుకుంట్ల రాంగోపాల్ రెడ్డి, మెందు పద్మా రెడ్డి, ఎర్ర గోకుల జస్వంత్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిలా భాస్కర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంధిలా భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ రాజాపేట పాల సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పాల్గొని సత్కరించి అభినందించారు. ఆదివారం రాజాపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో గొంగిడి సునీత సమక్షంలో సంధిలా భాస్కర్ గౌడ్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచి బోళ్ల కొండల్ రెడ్డి, బిర్ల మహేష్, రాజాపేట పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశంలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ సర్పంచులు గిరిరాజు వెంకటయ్య, మెందు పద్మారెడ్డి, జూలుకుంట్ల రామ్ గోపాల్ రెడ్డి, ఎర్రగోకుల జస్వంత్, ఎర్రగోకుల రాజు, శివ, పురగిర క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణ, అంకతి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# సాంప్రదాయంగా పురగిర క్షత్రియ బోనాలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కంఏద్రంలో పురగిర క్షత్రియ, పెఋక కులస్తుల బోనాలు ఆదివారం సాయంత్రం సాంప్రదాయ బద్ధంగా చేపట్టారు. మొదటగా బోనమెత్తిన మహిళలు డప్పు చప్పులతో ఊరేగింపుగా గడి కోటలోని పోచమ్మకు బోనం సమర్పించి నైవేద్యం అందజేశారు. అనంతరం గ్రామంలోని పలు గ్రామ దేవతలకు బోనాలతో పూజలు చేశారు. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న పెరిక కులస్తులు ఈ పండుగలో పాల్గొని బోనం ఎత్తుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అధిక సంఖ్యలో పాల్గొనడంతో బోనాల ఉత్సవం కన్నుల పండుగగా కనిపించింది.

# బసంతాపురం వాసి మెండు బుచ్చిరెడ్డి ఆత్మహత్య

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం బసంతాపురం గ్రామానికి చెందిన మెండు బుచ్చిరెడ్డి(52) ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బసంతపురం గ్రామ సమీపంలోని ఓ చింతచెట్టుకు ఆయన తాడుతో ఉరేసుకున్నాడు, రెడ్మిక్స్ కంపెనీలో పనిచేస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ విషయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

## సూర్యాపేట వార్త

# దూదిగాం మధు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

నూతనకల్,25ఆగష్టు,ప్రభాతవార్త:



దూదిగాం మధు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు దూదిగాం మధు మృతి చెందగా, వారి భౌతిక కాయానికి పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి ,అనంతరం ఘన నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్వాయి పరశురాములు, చూడి విజయ్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు ,తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

నూతనకల్,25ఆగష్టు,ప్రభాతవార్త:



మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన ఏర్పుల అక్షిత ఇటీవల మృతి చెందగా తుంగతుర్తి నియోజకవర్గ మాజి శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటి మాజి డైరెక్టర్ గాజుల తిరుమలరావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ,వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఒక క్వింటా బియ్యాన్ని ఆదివారం ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల జానయ్య, బొడ్డు వెంకటేష్, ఏర్పుల మన్సూర్, రంగయ్య, బొమ్మకంటి విజయ్, ఏర్పుల సురేందర్, ఏర్పుల వెంకన్న, జానయ్య, ఉప్పలయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన రాజాపేట

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం వివిధ కులాలకు చెందిన వారు బోనాల పండుగ నిర్వహించారు. దీంతో ఉదయం నుంచి పండుగ వాతావరణం నెలకొంది. వివిధ కారణాల వల్ల ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న వారు రాజాపేటకు వచ్చి భోనం ఎత్తుకొని పండుగలో పాల్గొన్నారు. కొత్త బట్లఉ ధరించి బోనం కుండలో నైవేద్యాన్ని ఏర్పాటు చేసి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా గుంపులు గుంపులుగా డప్పు చప్పులతో పూనకాలతో ప్రధాన వీధులలో ఊరేగింపుగా అమ్మవారి దగ్గరకి వెళ్లారు. నియమ నిష్టలతో వండిన నైవేద్యాన్ని బోనంలో తెచ్చి అమ్మవారికి సమర్పించారు. మంగళహారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేశారు.

# కాస్మొటిక్ బిల్లులు విడుదల చేయాలి

గుండాల (ప్రభాతవార్త):



జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమరభేరి సైకిల్ యాత్ర 3వ రోజు గుండాల మండలానికి చేరుకున్న సందర్భంగా స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినిలతో మాట్లాడారు. ఈ సమావేశం ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, ప్రజా సంఘాల నాయకులు మదేపురం రాజులు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం సమరభేరి సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆర్భాటాలు తప్ప విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. గుండాల మండల కేంద్రంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సరియైన బస్ సౌకర్యం లేక ఆటోలో రావలసిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావాల్సిన నిధులు విడుదల చేయకపోవడంతో పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులకు దూరం అయే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కారం చేయకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, నరేందర్, సాయి, వినయ్, రాకేష్, ఆకాష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ షాది ఖానా చైర్మన్‌గా ఎండి.ఎజాస్

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



పట్టణంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు ఆయన సందర్భంగా గత పాలనకు సంబంధించిన కమిటీని రద్దు చేస్తూ కొత్త మైనార్టీ షాది ఖానా పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీని షాది ఖానా చైర్మన్‌గా ఎండి ఎజాస్‌కు అందజేశారు. మెంబర్లుగా ఎండి బషీర్ బంజారాహిల్స్, ఎండి.హఫీజుద్దీన్ అర్బన్ కాలనీ, ఎండి.అబ్దుల్ మజీద్ కాజీ మొహల్లా, ఎండి.అజాహరుద్దీన్ జలీల్ పుర, ఎండి.అహ్మదీను పహాడీ నగర్ కమిటీలో కన్వీనర్‌గా నియమిస్తూ తహసిల్దార్ అంజిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎండి.ఎజాస్ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్న నన్ను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించిన ప్రజా నాయకుడు భువనగిరి ఎమ్మెల్యే, ఎండి మజీద్ బాబాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండి.అవేస్ చిష్టి, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి.మజాహర్, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఘనంగా బోనాల జాతర

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



భువనగిరి పట్టణంలో ఇందిరానగర్, సింగన్నగూడెంలో శ్రావణమాసం చివరి ఆదివారం సందర్భంగా శ్రీ పోచమ్మ తల్లి, మారెమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి పలు గ్రామ దేవతలకు ఘనంగా బోనాలు ఊరేగింపుతో అమ్మవార్లకు బోనం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ.. శ్రావణమాసంలో గ్రామ దేవతలకు కొలుచుకునే విధంగా అమ్మవారులకు బోనం, నైవేద్యం సమర్పించి గ్రామ పట్టణ ప్రజలను సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండే విధంగా చూడాలని, అమ్మవార్ల దీవెనలు ప్రజలకు ఉండాలని కోరుకోవడం ఆనాతిగా వస్తున్న ఆచారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బర్రె మహేందర్, గాయపాక స్వామి, గంగారం రమేష్, గాయపాక వెంకటేష్, బర్రె ప్రభాకర్, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉద్యమ నాయకుడు జిట్టాను పరామర్శించిన నాయకులు

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డిని ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పాడి కౌశిక్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి తదితరులు పరామర్శించారు. ఆయనకు అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అదేవిధంగా బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతోనూ హరీష్‌రావు మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, జిట్టా కోలుకుంటున్నారని డాక్టర్లు చెప్పినట్లు వారికి సూచించారు



# మదర్ డైరీ ఉద్యోగి సట్టు కనకేష్ సంతాప కార్యక్రమం -పాల్గొన్న గొంగిడి దంపతులు

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం బొంద ుగుల మదర్ డైరీ మినీ చిల్లింగ్ సెంటర్ ప్లాంట్ మెకానిక్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ సోదరుడు సట్టు కనికేశ(42) సంతాప కార్యక్రమం స్వగ్రామమైన రాజాపేటలో జరిగింది. ఆదివారం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పలువురు ప్రముఖులు పాల్గొని కనకేశ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, ఆప్తులు, స్నేహితులు, మదర్ డైరీ ఉద్యోగులు, సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు పాల్గొని ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# అత్యంత భక్తిశ్రద్ధలతో బీరప్ప బోనాలు

ఆలేరు ఆగస్టు 25 (ప్రభాతవార్త):



ఆలేరు పురపాలన సంఘము 6వ వార్డు బహదూర్ పేటలో బీరప్ప బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు బోనమెత్తి ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు, యువకుల కేరింతలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బీరప్ప స్వామికి భక్తి శ్రద్ధలతో భక్తులు, ప్రజాప్రతినిధులు పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ వస్పరి నర్సింహులు, పూజారి కుక్కల పెద్ద సత్తయ్య, వట్టిపల్లి సిద్దిరాజు, మొగలి మల్లయ్య, శ్రీనివాస్, కుక్కల సిద్దులు, నర్సింహులు, క్రరె వెంకటేష్, జగన్, వస్పరి బాలస్వామి, వట్టిపల్లి రాములు, లక్ష్మణ్, బెజటి బాలయ్య, వస్పరి భాస్కర్, సాయి, జెట్టా బాలనర్సయ్య, కుక్కల జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలకు ఘనంగా బోనాలు

మోటకొండూర్ (ప్రభాతవార్త):



మోటకొండూర్ మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. గ్రామ ప్రజలు అందరూ కలిసి గ్రామ దేవతలను దర్శించుకొని బోనాలు సమర్పించి తమ మొక్కులను చెల్లించారు. గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు అందరూ పాడి పంటలతో సుఖముగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నెమలిని ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కి అందజేసిన పోలీసులు

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

పట్టణంలోని సంతోష్ నగర్‌లో అడ్వకేట్ వెంకటేశం ఇంట్లో చెట్ల పొదల్లో ఇరుక్కుపోయిన నెమలిని గమనించిన పాండురంగం వెంటనే స్పందించి 100కు డయల్ చేశారు. వెంటనే పోలీసులు స్పందించి ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కి ఫోన్ చేసి రప్పించి నెమలిని చాకచక్యంగా పట్టుకొని ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఆర్.ఉదయ్‌కుమార్, బి.రమేష్, పి.విశ్వరూపచారి, ఎస్.అనిల్ కుమార్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డిఆర్ఓ శ్రీనివాస్, నర్సరీ సత్యనారాయణ, సన్నీ పాల్గొన్నారు.



# ప్రకృతి సంరక్షణతోనే మానవాళి మనుగడ

నేరేడుచర్ల ఆగష్టు 25 ప్రభాతవార్త

ప్రకృతి సంరక్షణతోనే మానవాళి మనుగడ ఆధారపడి ఉందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షుడు జిలకర రామస్వామిలు అన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వన మహోత్సవంలో భాగంగా స్థానిక నూతన రామాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించి మొక్కలు నాటి పెంచాలని, ప్రకృతి సమతుల్యతకు వన సంరక్షణ అత్యంత ఆవశ్యకమని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. వన మహోత్సవ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతన రామాలయ కమిటి సభ్యులు ఉప్పల కృపాకర్, యడవెల్లి వెంకటరెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, మాజీ అధ్యక్షులు ఎడవెల్లి



సత్యనారాయణరెడ్డి, సుంకర క్రాంతికుమార్, క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్, కీత కనకయ్య, చిలకరాజు శ్రీను, గంట రంగారెడ్డి, ధనుంజయనాయుడు, ఆదినారాయణ, తక్కెళ్ల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన జానపద కళాకారుల సంబరాలు

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 25 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో జానపద కళల సంబరాల్లో ఆదివారం రాష్ట్ర ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ, జానపద, రంగస్థల కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, వృద్ధ నిరుపేద కళాకారులకు పెన్షన్ ఇప్పించేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ద్వారా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ, చప్పిడి భిక్షం, గుండా రమేష్, కంబాల శ్రీనివాస్, ముడుంబై దామోదరాచార్యులు, అమరారపు సతీష్, ఇట్టిమళ్ల బెంజిమన్, చింతకాయల రాము, శేఖర్, శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

## బీపీ మండల్ స్ఫూర్తితో కులగణన సాధించుకుంటాం

### -బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్

రాజాపేట ప్రభాతవార్త:

బీసీ రిజర్వేషన్ల పితామహుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి, బిందేశ్వరి ప్రసాద్ మండల్ 106వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని గాంధీ కూడలిలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. బీపీ మండల్ స్ఫూర్తితో బీసీల సమగ్ర కులగణన సాధించుకొని బిసి రిజర్వేషన్ల పెంపు కోసం ఉద్యమిస్తామన్నారు. బీసీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు చిమ్మి సత్యనారాయణ, బాల్ద శ్రీకాంత్, గౌడ సంఘం నాయకులు బత్తిని యాదయ్య గౌడ్‌తో పాటు వివిధ కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.



## పోచమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్న గట్టు నిఖిల్ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని మొక్కుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు నిఖిల్ ఫౌండేషన్ చైర్మన్ గట్టు తేజస్వి నిఖిల్, గట్టు రఘు, గట్టు అఖిల్, నాయకులు గట్టు ఆంజనేయులు, యాట పెంటయ్య, సీతరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోనం సమర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



మాసాయిపేట గ్రామంలో బోనాల పండుగ పురస్కరించుకొని కొండాలమ్మ తల్లికి ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, అనిత దంపతులు బోనం సమర్పించారు. మాసాయిపేట గ్రామంలో బోనాల పండుగ వేడుకల్లో పాల్గొని, కొండాలమ్మ తల్లికి ఒడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన బండ్ల బోనం కార్యక్రమాన్ని ట్రాక్టర్ నడుపుతూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భక్తుల సమస్యలపై యాదగిరిగుట్ట దేవస్థాన ఈవోకు బీజేపీ వినతి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ఆదివారం పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో కొండపైన కార్యనిర్వహణాధికారిని కలిసి భక్తుల సమస్యల గురించి దేవాలయాల అభివృద్ధి మెమోరాండం ఇచ్చి చర్చించారు. దీంటోముఖ్యంగా కృష్ణాష్టమి వేడుక నిర్వహణ, విష్ణు పుష్కరిణి విస్తీరర్ణం పెంపు,దేవాలయ సత్రాల పరిరక్షణ, కొండపైకి భక్తులు, స్థానికులు యొక్క టూవీలర్ వాహనాల అనుమతి మంగళవారం గర్భాలయ దర్శనం మండలం మొత్తం అమలు చేయాలని, డార్మిటేరీలో పూర్తి స్థాయి సౌకర్యాలు కలిపించాలని, బాలాలయం ప్రదేశంలో కళ్యాణ మండపం కట్టాలని, దేవస్థానం యొక్క గోశాల బడ్జెట్ పెంచాలని వివరిండచం జరిగింది. దీనిపైన ఈవో సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదూరు అచ్చయ్య, పట్టణ అధ్యక్షులు కర్ర ప్రవీణ్, మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి గజం సంతోష్, బీజేవైఎం నాయకులు సుదగాని శివ పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## భక్తుల కోరికలు నెరవేరుస్తున్న శ్రీభక్తాంజనేయస్వామి

### - సుమారు 200 సంవత్సరాల క్రితం వెలసిన శ్రీ భక్తాంజనేయుడు

నేరేడుచర్ల ఆగష్టు 25 ప్రభాతవార్త



భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు, అభిషేకం చేసి కోరిన కోర్కెలు నెరవేరుస్తూ మహిమాన్వితుడిగా ఆదరణ పొందుతున్నారు నేరేడుచర్ల మండలం సోమవారం గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీ భక్తాంజనేయస్వామి, నేరేడుచర్ల మండలం సోమవారం గ్రామ పంచాయితీ పరిధిలోని సోమప్ప దేవాలయానికి ఒక కిలోమీటర్ దూరంలో సుమారు 200 సంవత్సరాల క్రితం హనుమంతుడి బండపై శ్రీ భక్తాంజనేయస్వామి వెలసినట్లు స్థానికులు తెలిపారు. దాతల సహకారంతో అలయాన్ని నిరిమ్ంచారు. ఈ ప్రాంతంలో వర్షాలు కురవకపోతే పులికాపు అభిషేకం చేసిన వెంటనే వర్షాలు కురిసన సంఘటనలు ఉన్నాయని స్థానికులు పేర్కొన్నారు. ఈ ఆలయం బూర్గులతండా నుండి సోమప్ప దేవాలయం సమీపంలో నుండి రహదారి సౌకర్యం కలదు. సోమప్ప దేవాలయాన్ని దర్శించుకున్న భక్తులతో పాటు పరిసరప్రాంత భక్తులు ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆలయ పూజారి ఇరువంటి శ్రీపాదశర్మ మాట్లాడుతూ సంతానం లేని వారు, వివాహం జరగని వారు, గ్రహదోషం ఉన్నవారు ఆలయాన్ని ప్రతి మంగళవారం, శనివారం దర్శించుకొని ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణాలు చేసి అభిషేకము, ఆకు పూజలు చేసినట్లయితే భక్తాంజనేయస్వామి అనుగ్రహం పొంది కోరిన కోర్కెలు నెరవేరుతాయని పేర్కొన్నారు.

## అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నేరేడుచర్ల ఆగష్టు 25 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని ప్రగతి విద్యాలయంలో 1998–1999, 2000–2021 సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వేరు వేరుగా అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్య నభ్యసించిన సంఘటనలను, తీపి గుర్తులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొప్పుల భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ కొప్పుల రంగారెడ్డి, ఉపాధ్యాయులు పుల్లారెడ్డి, రామిరెడ్డి, నరజాల వెంకటేశ్వరరావు, కొణతం సైదిరెడ్డి, రమేష్,యూసుఫ్, బాబా, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివిక్రమ్ హెరిటేజ్ పార్లర్ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

కొండమల్లేపల్లి,ఆగస్టు 25 (ప్రభాతవార్త):

యువత స్వయం శక్తితో ఎదగాలని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఏదో ఒక వ్యాపారాన్ని ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో త్రివిక్రమ్ హెరిటేజ్ పార్లర్ నూతనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా యువత తన సొంత కాళ్లపై నిలబడాలని గొప్ప సంకల్పంతో స్వయం ఉపాధి అవకాశాన్ని కల్పించుకొన్న త్రివిక్రమ్ హెరిటేజ్ పార్లర్ ప్రొప్రయిటర్ గిరిశేఖర్ గౌడ్‌ను అభినందిస్తూ వారిని ఆశీర్వదించారు. త్రివిక్రమ్ హెరిటేజ్ పార్లర్‌లో హెరిటేజ్ పాలు, పాల ఉత్పత్తులు, ఐస్ క్రీమ్, హెరిటేజ్ ఫుడ్స్ విక్రయించే ప్రత్యేకమైన పార్లర్ అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన హెరిటేజ్ ఫుడ్స్ విక్రయించే ప్రత్యేకమైన పార్లర్ అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన హెరిటేజ్ ఫుడ్స్ సరసరమైన ధరలకు అందించి ఎంతో అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే బాలునాయక్‌తో పాటు అతిథులను త్రివిక్రమ్ హెరిటేజ్ పార్లర్ ప్రొప్రయిటర్ దంపతులు గిరిశేఖర్ గౌడ్ ధనమ్మ వారి కుటుంబ సభ్యులతో కలిసి అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ నరేందర్, హెరిటేజ్ ఎగ్జిక్యూటివ్ నరసింహ, నాయిని మాధవరెడ్డి, ఉట్కూరియ వేమన్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సైదులు, గంధం సురేష్, ఆదిరాల రాము, బప్పనబోయిన శ్రీనివాస్, గిరి వెంకటయ్య, గిరి సుధాకర్, పూరె నరేష్, మారెపాక సుధాకర్, బొడిగె శంకర్, హౌస్ ప్లానర్ షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.






# ఎస్ఐ వీరన్నకు సన్మానం

మద్దిరాల, ఆగస్టు 25 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా వచ్చిన ఎస్ఐ వీరన్నను మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వారికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, నర్సయ్య, మధు పాల్గొన్నారు.

# బి.పి.మండల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మోత్కూర్ (ప్రభాతవార్త):

సామాజిక న్యాయ పరిరక్షకుడు, బీసీ రిజర్వేషన్ల ప్రధాత, మండల్ నివేదిక రూపశిల్పి బిందేశ్వరి ప్రసాద్ మండల్(బి.పి.మండల్) ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి(బిఆర్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మోత్కూర్‌లో బీపీ మండల్ 106 జయంతి సందర్భంగా స్థానిక శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలోఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, స్థానిక నాయకులు బాలెంల మధు, వల్లాల నర్సింహ్మా, అల్లె యాదయ్య, నాగప్ప, అల్లె రాజు, పంగ సుంకయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి కల నెరవేరింది

తుంగతుర్తి, ఆగస్టు 25 (ప్రభాతవార్త):

సంక్షేమ గురుకులలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఏడు సంవత్సరాల తరువాత తుది ఫలితాలు ఈనెల 21న విడుదలైన విషయం తెలిసిందే. ఈ ఫలితాలలో తుంగతుర్తి మండల కేంద్రంలోని కొండగడుపుల మంజుల తల్లిదండ్రులు కొండగడుపుల ఎల్లయ్య పూలమ్మ(లేట్) కూతురు పీఈటీగా ఎంపిక కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కాలనీవాసులు ప్రశంసించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ ఆ ఫలితాల జాబితాలో నేను ఉండడం ఆనందకరంగా ఉంది. 7 సంవత్సరాల నా నిరీక్షణకు ఫలితం. నా విజయం.. ఈ వృత్తిలోనికి రావడానికి స్ఫూర్తిదాయకమైన నా గురువు మద్దికుంట్ల శ్రీనివాస్ వ్యాయామ ఉపాధ్యాయులు, నాకు మార్గదర్శకులు మేక వెంకటేశ్వర్లు(గణిత ఉపాధ్యాయులు) ముఖ్యంగా నా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, సహకారంతో నేను నా లక్ష్యాన్ని చేరుకోగలిగాను. ఈ నా విజయం వెనుక ఉండి నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికి నేను రుణపడి ఉంటాను.



# మోత్కూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

## -సంక్షేమ హాస్టల్‌ల సమస్యలపై సమరభేరి ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

మోత్కూర్ (ప్రభాతవార్త):

ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమరభేరి సైకిల్ యాత్ర 3వ రోజు మోత్కూర్ పట్టణానికి చేరుకున్న సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం మోత్కూర్ బాలుర గురుకుల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా, అధ్యక్ష, కార్యదర్శి చింతల శివ, లావుడియా రాజు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం సమరభేరి సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం మోత్కూర్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రచారంలో వాడుకొని కనీసం కళాశాల విషయం మరిచిపోయిందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కూడా డిగ్రీ కళాశాల ప్రచారాలకు వాడుకుంటున్నారు తప్ప కనీసం ముఖ్యమంత్రి వద్దకు తీసుకుపోయే పరిస్థితి లేదని అన్నారు. మోత్కూర్‌లో ఉన్నటువంటి బాలుర గురుకులా పాఠశాలకు సొంత భవనం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం అనేక సమస్యల వలయంలో గురుకుల విద్యార్థులు ఉన్నారని అన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కారం చేయకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, నరేందర్, సాయి, వినయ్, రాకేష్, ఆకాష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముత్యాలమ్మ జాతర

మోత్కూర్ (ప్రభాతవార్త):

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని, జామ చెట్లపై కొండాపురం గ్రామంలో శ్రావణమాసం చివరి వారంలో చేసే ముత్యాలమ్మ బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే మహిళలు బోనాలను పూజించి సాయంత్రం అమ్మవారికి బోనాలు సమర్పించారు. బోనాలు సమర్పించే ముందు ఆనవాయితీగా వచ్చే మేకలు, కోళ్లను బలి ఇచ్చి మాంసారాలతో భుజించి ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. మహిళలందరూ మూకుమ్మడిగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కు తీర్చుకున్నారు.



# పదవి విరమణ పొందిన అంగన్వాడీ టీచర్లకు సన్మానం

## -ప్రభుత్వాలు తమ సేవలను గుర్తించడం లేదు

అడ్డగూడూరు (ప్రభాతవార్త):

మండలంలోని పలు గ్రామాల్లో అంగన్వాడీ టీచర్లుగా, ఆయాలుగా పనిచేసి ఇటీవల పదవి విరమణ పొందిన ఆరు మంది టీచర్లను, ఇద్దరు ఆయాలను ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధురమ్మ, అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పదవి విరమణ పొందిన టీచర్లను, ఆయాలను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ.. సుదీర్ఘకాలంగా పనిచేసే ఎంతోమంది చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అమూల్యమైన సేవలందించారని వారి సేవలను కొనియాడారు. పదవి విరమణ పొందిన అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు తమను గుర్తించడం లేదని, రిటైర్మెంట్ పరిహారం అందించకుండా, తమను విధులకు హాజరుకావద్దనడంతో తమ సేవలకు గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సూపర్వైజర్ సుజాత, టీచర్లు నాగేశ్వరి, రాములమ్మ, నిరీక్షణ, మాధవి, కవిత, రజిని, ఉమా, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి

## -కులగణన చేస్తేనే

## బహుజనులకు ప్రయోజనం

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త

జనాభా ప్రాతిపాదికన అధిక శాతం ఉన్న బహుజనులు రాజ్యాధికారం కోసం పోరాడాలని తెలంగాణ ఉద్యమకారుడు, ఆల్ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ చైర్మన్ ప్రొ.డా.కత్తి వెంకటస్వామిగౌడ్ పిలుపునిచ్చారు. తొలి బహుజన యోదుడు శ్రీసర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతిని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని పాకాల సెంటర్‌లో ఆయన విగ్రహం వద్ద జయంతి వేడుకలను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నర్సంపేట పట్టణ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీ పరధి సర్వాపురంలోని రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్, ఆర్డీవో కార్యాలయం, ఎమ్మెల్యే కార్యాలయం మీదుగా బస్టాండ్, అంగడి సెంటర్, అంబేద్కర్ సెంటర్ నుండి పాకాల సెంటర్ వరకు గౌడ కులస్తులు సుమారు 500 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ అధ్యక్షుడు సోల్తి సారయ్యగౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్‌ల



అధ్యక్షతన వేడుకలు జరుగగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న కత్తి వెంకటస్వామి, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సయ్యగౌడ్‌లు మాట్లాడుతూ జనాభాలో తక్కువ శాతం ఉన్న ఆదిపత్యవర్ణాలు రాజ్యాధికారం ఏలుతున్నారని అన్నారు. కులగణణ జరగకుండా కొన్ని శక్తులు అడ్డుకుంటున్నాయని దీంతో రాజ్యాధికారంలో బహుజనులు అధికారం కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేస్తున్నదని, గౌడ కులస్తులకు ఎన్నికల మేనిఫేస్టోలో ప్రకటించిన విధంగా నేడు దశలవారిగా నెరవేరుస్తున్నారని అందుకు ఉదాహరణ తర్వలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి చీఫ్ పదవి గౌడ బిడ్డకు కేటాయిస్తున్నట్లు ప్రకటనలు రావడం నిదర్శనమన్నారు. బీసీలు ఏకమై రాజ్యాధికారాన్ని కైవసం చేసుకునే దిశగా ఎదగాలని ఈ సంధ్బంగా పిలుపునిచ్చారు. గౌడ కులస్తుల ఐక్యతతోనే అన్ని హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు. సర్దార్ సర్వాయిపాపన్న స్ఫూర్తితో బహుజనులు ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం మోకుదెబ్బ గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ సెక్రటరి జనరల్ రాగుల సిద్దరాములుగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్‌రావు, మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజుగౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాగుల కిరణ్‌కుమార్‌గౌడ్, వరంగల్ కామారెడ్డి జిల్లాల అధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, కొండగోని రవిగౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొడిశాల సదానందంగౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్యగౌడ్, నాయకులు శీలం వీరన్నగౌడ్, మచ్చిక రాజుగౌడ్, బోడిగె మల్లేషంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్‌గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, జిల్లా కోశాధికారి మర్ద గణేష్‌గౌడ్, జిల్లా సలహాదారుడు రామగోని సుధాకర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్‌గౌడ్, గుర్రం ప్రభాకర్‌గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపెల్లి వెంకట్‌గౌడ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు గొడిశాల మల్లయ్యగౌడ్, నల్లబెల్లి మండల అధ్యక్షులు పెరుమాండ్ల రాజ్‌కుమార్‌గౌడ్, గండి లింగయ్యగౌడ్, వల్లాల శ్రీహరిగౌడ్, మాదాటి శ్రీనివాస్‌గౌడ్, దొమ్మటి పురుషోత్తంగౌడ్, గంధసిరి సాంబరాజుగౌడ్, తిప్పని రవీందర్‌గౌడ్, బీసీ ప్రజా సంఘాల నాకులు డ్యాగల శ్రీనివాస్, ఆబోతు రాజుయాదవ్ వివిధ మండలాకు చెందిన గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నిర్మాతలకు ఘన నివాళి

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో హన్మకొండ చౌరస్తాలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహం దగ్గర తెలంగాణ ఉద్యమ నిర్మాతలు గద్దరన్నకు బియ్యాల జనార్ధన్‌రవుకు జయశంకర్ సార్‌కు ఓరుగల్లు ట్రై సిటీ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో కొవ్వత్తులతో తెలంగాణ అమరులకు ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు, తెలగా ఉద్యమ మేధావి సోమ రామ్మూర్తి మాట్లాడుతూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన డిమాండ్‌కు న్యాయం జరగాలంటే ఉద్యమకారులను గుర్తించాలని, తెలంగాణ ఉద్యమం ఓల పాల్గొన్న ఉద్యమకారులను, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గుర్తింపు కార్డులను, హెల్త్ కార్డులను ఇవ్వాలని ఇంటి స్థలాలను ఇచ్చి కాంగ్రెస్ నిజాయితీని నిరూపించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేషన్ కన్వీనర్ గోధుమల కుమారస్వామి, దేవేందర్‌రెడ్డి, దుర్గాదాస్, అంజన్, ఆనంద్, శ్రీనివాస్, ప్రవీణ్, నవీన్‌రాజు, రహిమున్నీసాబేగం, తదితరులు పాల్గొన్నారు.

# యూఎస్ఎఫ్ సమావేశాలను విజయవంతం చేయాలి

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త



ఈ నెల 27, 28వ తేదిల్లో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని యూఎస్ఎఫ్ వరంల్ జిల్లా కన్వీనర్ సమ్మెట వర్షన్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల వార్డెన్‌లపై గురుకుల ప్రిన్సిపాల్లు కొంత మంది ఉన్నతాధికారులు కుమ్మక్కయి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా అవినీతికి పాల్పడుతున్న విద్యార్థులకు సరైన వసతులు కల్పించకుండా అలాగే విద్యార్థులకు ఇవ్వాల్సి న కాస్మోటిక్ ఛార్జీలు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు, రాజేష్, శివమణి, వీరేందర్, బాలకృష్ణ, మహేష్, రమణ, రవి, శోభన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల ప్రార్థీవ దేహానికి నివాళ్లర్పించన నాయకులు

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త



మండలంలోని కమ్మపల్లి గ్రామానికి చెందిన మౌటం సరోజన ముదిరాజ్ అనారోగ్య రిత్యా మృతిచెందారు. ఆమెకు ఇల్లు లేని పరిస్థితి ఉందని కనీసం దాన సంస్కారాలు కూడా చేయలేని స్థితిలో వారి కుటుంబ సభ్యులు ఉన్నారని వారి పరిస్థితి కడు దయనీయంగా ఉందని మృతదేహాన్ని చూసి చలించిన కమ్మపల్లి గ్రామ ముదిరాజ్ కుల బంధువులు అందరు కలిసి రూ.20300 వేల మూడు వందల రూపాయలు అందించారని ఈ విషయం తెలుసుకున్న అసోసియేషన్ తెలంగాణ మౌటం సరోజన కూతురుకి 3000 రూపాయలను దహన సంస్కారాలు నిమిత్తం అందజేశారు. మేపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు గ్రామ కుల పెద్దలు తెలిపారు.అదేవిధంగా దాసరపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల సారయ్య ముదిరాజ్ మృతిచెందగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కడు దయనీంగా ఉన్న ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి చేయాలని, వారిని ఆర్థికంగా ఆదుకోవాలని, ఇల్లు నిర్మాంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కమిటీ సభ్యులు దండు చిరంజీవి, నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, నర్సంపేట డివిజన్ గౌరవ అధ్యక్షులు పిట్టల కుమార్, ఎల్లబోయిన రాజు, కమ్లపల్లి కుల పెద్దమనిషి పెండ్యాల బిక్షపతి, సొసైటి అధ్యక్షులు అల్లె రాజు, కార్యదర్శి పెండ్యాల రవి, పెండ్యాల మధు, పెండ్యాల మల్లేషం, మునీందర్, అల్లె పైడి, అల్లె కొమురయ్య, చంద్రయ్య, రవికుమార్, గడ్డం సారంగం, అల్లాడి ఐలయ్య, పప్పు రవి, మోటం రమేష్, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 25, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ ఏఇ రామ్మూర్తి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గృహజ్యోతి పథకం 200 యూనిట్లు వర్తించని వారు ప్రజాపాలన దరఖాస్తు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, చరవాణితో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. మీటర్ లేని వారు మీ సేవాలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో హరీష్‌ను గెలిపించాలి

చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త



రాభోయే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో చెన్నారావుపేట యవజన కాంగ్రెస్ మండల అధ్యక్ష బరిలో ఉన్న బండి హరీష్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాక్ అన్నారు. యూత్ ఎలక్షన్స్‌లో భాగంగా ఆదివారం మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో యూత్ సభ్యులందరికి ఐవైసీ యాప్ మెంబర్ షిప్ గురించి వివరించి ప్రచారం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపాల్‌నాయక్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బలపరిచిన అభ్యర్థి బండి హరీష్‌ని 35 ఏళ్లలోపు ఉన్న యువకులు, ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఇందుకోసం ఆన్లైన్ విధానంలో నెంబర్ 4 మీద ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మండల యూత్ అధ్యక్షుడిగా తనకు మరోసారి అవకాశం కల్పించాలని అభ్యర్థి బండి హరీష్ విన్నవించుకున్నారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ సిద్దెన రమేష్, మాజీ జడ్పిటిసి బాలజోజి, గ్రామ పార్టీ అధ్యక్షులు జయరాజ్, మాజీ ఉపసర్పంచ్ అర్లయ్య, యూత్ నాయకులు మంద నరేష్, మహమ్మద్ రషీద్‌పాషా, అజారు నరేష్, రాజు, సతీష్, అనిల్ పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్


చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలో ఉన్నటువంటి దుగ్గొండి సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో 2024-2025 విద్యాసంవత్సరంకు గాను స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జయలక్ష్మి తెలిపారు. బీపీసీ ప్రథమ సంవత్సరంలో మిగిలిపోయిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 27న దుగ్గొండి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల చెన్నారావుపేట నందు వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. బిపిసిలో పదవ సీట్లు ఉన్నాయని తెలిపారు. అడ్మిషన్లు కావలసిన వారు తమ తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

# దశదిన కర్మకు హాజరైన పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి

నెక్కొండ, ఆగస్టు 25, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని డిస్ ఇడ్ల రవి తల్లి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన ఆమె చిత్రపటానికి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయం గుడి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, చల్ల శ్రీపాల్‌రెడ్డి, ఇదునూరి సాయికృష్ణ, మేరుగు విజయ్, వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ(డబ్ల్యూ) ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు కృతజ్ఞతలు

మద్దిరాల, ఆగస్టు 25 (ప్రభాతవార్త):
గత ఎనిమిది సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన మండలాలను ఏర్పాటు చేసిన స్వంత ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించక నిర్లక్ష్యం వహించిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలిమల్లు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి వరకు అద్దె భవనాలలోనే కార్యాలయ పనులు కొనసాగుతున్న నేటికి కనీస మౌలిక వసతులు లేక ప్రభుత్వ సిబ్బంది, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ దృష్టికి అధికారులు, నాయకులు తీసుకరాగా స్పందించిన ఎమ్మెల్యే మందుల సామేల్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రాన్ని అందించి కార్యాలయాల నిర్మాణానికి కృషి చేస్తూ మండల అభివృద్ధికి పాటు పడుతున్న ఆయనకు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిపాల వెంకన్న, వల్లపు రమేష్, కొమ్ము అంజయ్య, చలం, పాలబిందెలా శ్రీను, పొన్నం వెంకన్న, చెన్ను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నిండు వర్షాకాలంలో ప్రవహించని నీటి వనరులు

మొదటి పేజీ తరువాయి
భువనగిరి (ప్రభాతవార్త):
నిండు వర్షాకాలంలో నీటి వనరులు ప్రవహించకపోతుండడంతో పచ్చటి పంట పొలాలతో కళకళలాడాల్సిన పంట పొలాలన్నీ సాగునీళ్లు లేక నోళ్లు తెరిచి పడావుభూములుగా దర్శనం ఇవ్వాల్సిన దుస్థితి యాదాద్రి జిల్లాలో కనిపిస్తుంది. యాదాద్రి జిల్లాలో కనిపిస్తుంది. వందల కోట్ల రూపాయలతో ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి సాగునీటి వనరులను కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేసి పాలకులు పచ్చ జెండా ఊపారు. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ దశాబ్దాలు గడిచిపోతున్న ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్య మాత్రం శాశ్వతంగా తీరని వాతావరణం కనిపిస్తుంది. నేతలు ఇలా వస్తూ అలా పోతున్నారే తప్ప ఈ ప్రాంత అన్నదాతలకు సాగునీటిటి వనరులను కల్పించడంలో తీవ్ర జాప్యం నెలకొంటుండడంతో సాగునీరు లేక పచ్చని పంట పొలాలు నోళ్లు తెరిచి బీటలుగా మారిపడావు భూములుగా మారుతున్నాయి. యాదాద్రి జిల్లా పరిధిలోని వ్యవసాయ రైతాంగానికి సాగునీటి వనరులకు



పెద్దదిక్కైనా కాళేశ్వరం, దేవాదుల ఎత్తిపోతల, పిల్లాయిపల్లి, బునాదిగాని కాలువతో పాటు అశ్వరావుపేట నుంచి ప్రవేశించే చీటకొండూరు కాలువలే. వీటి నిర్మాణాలను పూర్తి చేయడానికి కావలసిన నిధులను విడుదల చేయడంలో పాలకుల నిర్లక్ష్యం చూస్తున్న ందనే పనులు అర్థాంతరంగా ఆగిపోతున్నాయని వ్యవసాయ రైతాంగం ఆరోపిస్తుంది. వాస్తవంగా కాళేశ్వరం ప్రాజెక్టు కింద రూపకల్పన చేసిన కాలువలను సకాలంలో తొవ్వి పనులను పూర్తిచేస్తే సుమారుగా 1,88,500 ఎకరాల ఆయకట్టు సాగులో వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇది ఇలా ఉండగా కాళేశ్వరం ప్రాజెక్టు 15, 16 ప్యాకేజీల కింద కాలువలు పూర్తయితే 1011 చెరువులు నిండే అవకాశాలు ఉన్నాయి. వాస్తవంగా ప్యాకేజీ 15 కింద గంధమల్ల, ప్యాకేజీ 16 కింద బస్వాపురం రిజర్వాయర్లు పూర్తి అయితే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అనేక మండలాల్లోని వ్యవసాయ రైతాంగం పచ్చని పంటలు పండించుకునే అవకాశాలు ఉన్నాయి. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు సుమారుగా 63 శాతం పూర్తయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని నీటి పారుదల శాఖ పర్యవేక్షణలో నాలుగు కార్యనిర్వాహక ఇంజనీరింగ్ విభాగాలుగా విభజించారు. ఇందులో నీటిపారుదల శాఖ విభాగం 8 కార్యాలయం జగదేవ్ పూర్, 9వ, 11వ విభాగాల కార్యాలయాలు భువనగిరి జిల్లా కేంద్రంలో, 11 విభాగం, మేడ్చల్ జిల్లా కేంద్రంలో ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా ఎనిమిదో విభాగం కింద ఆలేరు, రాజాపేట, బొమ్మలరామారం, తుర్కపల్లి, గుండాల మండలాల పరిధిలోని 459 చెరువుల కింద సుమారుగా 20,391 ఎకరాల ఆయకట్టు సాగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అదే 9వ విభాగం కింద బీబీనగర్, పోచంపల్లి మండల పరిధిలో సుమారుగా 96 చెరువుల పరిధిలో సుమారుగా 11,960 ఎకరాల విస్తీర్ణం, 11వ విభాగం కింద వలిగొండ, భువనగిరి, యాదగిరిగుట్ట, ఆత్మకూర్, మోటకొండూర్ మండలాల పరిధిలో సుమారుగా 458 చెరువుల కింద సుమారు 22,456 ఎకరాల విస్తీర్ణం సాగులోకి వచ్చే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 15 కింద సకాలంలో పనులు పూర్తవుతే సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామం నుంచి యాదాద్రి జిల్లాలోని తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామం నుంచి భువనగిరి జిల్లాలో సాగునీటి వనరులు ప్రవహించే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు కింద 69 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు గణాంకాలు వెల్లడిస్తున్న నిధుల లేమితో ఆశించిన స్థాయిలో పనులు ముందుకు సాగకపోవడం కాకుండా కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించిన దాఖలాలు లేవన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్యాకేజీ 16





కింద పనులు పూర్తి అయితే తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామం నుంచి నారాయణపురం మండలం కోట్ల పురం గ్రామం వరకు సాగునీరు ప్రవహించే అవకాశాలు ఉన్నాయి. ఇందుకుగాను ప్రభుత్వం ఆశించిన స్థాయిలో నిధులు విడుదల చేయకపోవడంతో కేవలం 65 శాతం పనులు మాత్రమే పూర్తయినట్లు అధికారులకు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికీ కాలువల తవ్వకంలో భూములు కోల్పోతున్న భువనగిరి, చౌటుప్పల్, వలిగొండ, నారాయణపురం మండలాల రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించదేలేనట్లు తెలుస్తుంది. కాగా ఈ రిజర్వాయర్ నిర్మాణంతో తిమ్మాపురం, లక్ష్మీనాయకుడు తండా, చౌంగల్ నాయకుడు తండా పూర్తిగా మునిగే అవకాశాలు ఉన్నాయి. వీరికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించిన దాఖలాలు లేకపోవడంతో ఇక్కడి ప్రజానీకం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. వాస్తవంగా భువనగిరి జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు కింద మునుగోడు నియోజకవర్గంలో 1886 ఎకరాల విస్తీర్ణం, భువనగిరి నియోజకవర్గంలో 88,123 ఎకరాల విస్తీర్ణం, ఆలేరు నియోజకవర్గంలో 85545 ఎకరాల విస్తీర్ణం, నకిరేకల్లు నియోజకవర్గంలో 12,946 ఎకరాల విస్తీర్ణం సాగులోకి వచ్చే అవకాశాలున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడిస్తున్నాయి. అదే నీటిపారుదల శాఖ విభాగం ఐదు కింద దేవాదుల ఎత్తిపోతల పథకం కొనసాగుతుంది. ఈ ప్రాజెక్టు కింద 0.442 టీఎంసీ నీటి నిలువ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించేందుకు ప్రభుత్వం గత నెల 15 క్రితం పచ్చ జెండా ఊపింది. మే 2023 నాటికి పూర్తి చేయాల్సింది. అయినా నేటికి చేసిన పనులకే దిక్కుమొక్కు లేకుండా పోవడంతో అసంపూర్తిగా ఆగిపోయిన పనులను చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడమే కాకుండా గతంలో చేసిన పనులకు బిల్లులు విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం పనిచేస్తుందని ఏకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. ఈ రిజర్వాయర్ కింద కాలువల నిర్మాణాలను సకాలంలో పూర్తిచేస్తే సుమారుగా 53,400 ఎకరాలకు సాగునీరు అందే అవకాశాలు ఉన్నాయి. అలాగే అశ్వరావు పల్లి నుంచి ప్రవహించే చిట కొండూరు కాలువను యాదాద్రి జిల్లాలోకి పొడిగించడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు అందుకు అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కాలువ నిర్మాణం పూర్తి అవుతే జిల్లాలో సుమారుగా 16,686 ఎకరాల విస్తీర్ణానికి సాగునీరు అందే అవకాశాలు ఉన్నాయి. ఈ కాలువ తవ్వకంలో సుమారుగా 611 ఎకరాల భూములను రైతులు కోల్పోవాల్సింది. ఇందుకుగాను రైతులకు నష్టపరిహారం చెల్లించల్సింది. ఇప్పటివరకు రైతుల నుండి 520 ఎకరాల భూమిని మాత్రమే సేకరించారు. మరో 91 ఎకరాల భూమిని రైతుల నుంచి భూసేకరణ జరగాల్సి ఉంది. ఇదే పరిస్థితి బునాదిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువల్లో చోటుచేసుకుంది. బునాది గాని కాలువ గత 20 ఏళ్లుగా మూడు అడుగులు ముందుకు, ఆరడుగుల వెనక్కి అన్న చందనంగా తయారైంది తప్ప ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించకపోవడమే కాకుండా అర్థాంతరంగానే కాల్వల నిర్మాణాలు ఆగిపోయాయి. ఇప్పటికైనా నిండు వర్షాకాలంలో నీళ్లు ప్రవహించాల్సిన సాగునీటి వనరులు అసంపూర్తిగా ఆగిపోవడం కాకుండా నిధులలేమితో బొందలుగా మారుతున్న కాలువల నిర్మాణాలకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు సాగడేంటి మనలను అందించేందుకు ఏ మేరకు చొరవ తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## ప్రభుత్వ భవనాల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నాగారం 25 (ప్రభాతవార్త)



తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనంగా ఏర్పడిన నాగారం, మద్దిరాల, అడ్డగూడూరు మండలాల్లో ప్రజా పాలన కొరకు ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ వినతి పత్రం అందజేసి ప్రభుత్వ భవనాల ఏర్పాటుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, కాంగ్రెస్ పార్టీ నాగారం మండల అధ్యక్షులు లింగయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుక పోతుందని అన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ భవనాల ఏర్పాటును విస్మరించి స్వలాభమే ధ్యేయంగా పనిచేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, నాతి వీరమల్లు, ఇంద్రసేనారెడ్డి, సోమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సంగీత సాహిత్య ఉత్సవం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 25 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్‌లో శ్రీరామకృష్ణ సవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సంగీత సాహిత్య కళానిధి, గాన కళా ప్రపూర్ణ, ఉత్తమ వాగ్గేయకార పురస్కార గ్రహీత, విజయవాడకు చెందిన నల్లాన్ చ క్రవర్తుల కృష్ణమా చార్యులు శత జయంతి ఉత్స వాలల్లో భాగంగా సంగీత సాహిత్య ఉత్స వం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు ఎన్.సి.బుచ్చయ్య చార్యులు, సంగీత కచేరి నాటి వైభవం, సంగీతంలో హరికథ రంగంలో ఆయన చేసిన కృషి, వారి జీవితంలోని ముఖ్య ఘట్టాలను సంస్మరించు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులు, ముదుంబ జగన్నాదా చార్యులు, రంగాచార్యులు, గుండా రమేష్, కాంత య్య, నందయ్య, బొంత రామిరెడ్డి, సుందర రాఘవరావు, ఆశి కుమార్, గెల్లి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి దీవెనలు
# ప్రజలందరిపై ఉండాలి
### -ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట:
సూర్యాపేట తాళ్లగడ్డలో వెలసిన ముత్యాలమ్మ తల్లి చాలా మహిమ కలిగిన దేవత, ఈ ప్రాంతం ప్రజలకు ఎటువంటి కష్టాలు రాకుండా కాపాడుతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం తాళ్లగడ్డలోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్స వాల సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని పూజా కార్య క్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయయన మాట్లాడుతూ.. ముత్యా లమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, ఆ తల్లి అందరిని చల్లగా చూడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, ఆలయ కమిటీ చైర్మన్ బైరు వెంకన్న, పార్టీ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్ తహెర్ పాషా, బత్తుల జాని యాదవ్, సుంకరి రమేష్, ఆకుల లవకుశ తదితరులు పాల్గొన్నారు.

